AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 161 | శనివారం 3, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

- ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
- పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
- పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
- అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
- అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
- ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
- ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం
- త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు

2లో

తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామ న్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుం దంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగొడతామని హెచ్చరించారు.



## మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో చుక్కెదురు

అరెస్ట్‌పై హైకోర్టును ఆశ్రయించాలని సూచన

వార్త 2లో



## హైదరాబాద్‌లో జేఎంఎం ఎమ్మెల్యేలు

వార్త 2లో



## అక్కడ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలట..!

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్రంలో అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలన్నారు. కృష్ణా గోదా వరి జీవ నదులని.. కృష్ణాలో తెలంగాణ వాటాను కేంద్రం తేల్చలేదన్నారు. తెలంగాణ వాటా చెప్పకు ఒడానే ఆ బోర్డుకు రాష్ట్ర కృష్ణా జలాలను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. మల్లారెడ్డితో పోటీ పడే పరిస్థితి ఎవరికీ లేదన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకుడు మల్లారెడ్డి అని చెప్పుకొచ్చారు. 420 హామీలు ఇచ్చిన రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారని మండిపడ్డారు. “2 లక్షలు లోన్ తీసుకోమన్నారు, నేను మాఫీ చేస్తా అన్నారు.. ఎటుపోయింది? కోటి 57 లక్షల మంది ఆడబిడ్డలు రూ.2500 కోసం వేచి చూస్తున్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్ల కడుపుకొట్టారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, 420 హామీలు తర్వాత అమలు చేస్తా అన్నారు. రేవంత్ లాంటి వాళ్ళను చాలా మందిని చూసాం. ఎంతో మంది తిస్మార్ ఖాన్‌లను మాయం చేసి తెలంగాణ తెచ్చారు కేసీఆర్. ఎవరికి అన్యాయం జరిగిన అందరం బస్ వేసుకొని వస్తాం. మన బాస్‌లు ఢిల్లీ, గుజరాత్‌లలో లేరు. తెలంగాణ మాట ఢిల్లీలో వినబడాలి అంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి” అని మాజీ మంత్రి కోరారు.



## మోసపూరిత హామీలతో అధికారం

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మల్లారెడ్డి

వార్త 2లో



## పార్టీ మారుతారంటూ దుష్ప్రచారం

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

వార్త 2లో

## నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. దాదాపు లక్ష మంది వరకు ఈ సభకు హాజరవుతారని అంచనా. ఈ సభ కోసం ఆయన హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, సీతక్క తదితరులతో కలిసి నాగోబా ఆలయంలో పూజలు నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో తలపై కండువా చుట్టుకొని దర్శనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, ప్రేమ్ సాగర్‌లు స్వాగతం పలికారు.



## పుస్తక ప్రదర్శన వేదికకు గద్దర్ పేరు

వార్త 2లో



## సైబర్ నేరాల్లో ఉన్నత విద్యావంతులు

సిపి శ్రీనివాసరెడ్డి వెల్లడి

సైబర్ నేరాల కట్టడికి సైబర్ క్రైమ్ బ్యూరో ఎంతో కృషి చేస్తోందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చాలా సైబర్ నేరాలు నమోదు అవుతున్నాయని చెప్పారు. సైబర్ నేరాల్లో రికవరీ అనేది బాధితులు ఫిర్యాదు చేసే సమయాన్ని బట్టి ఉంటుందని.. ఎక్కువగా ఉన్నత చదువులు చదివిన వారు,

వార్త 2లో

## జనగామ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం...

వార్త 8లో



## ఔటర్ చుట్టూ భూములపై... విచారణ ఏదీ

- ఫిబ్రవరి1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఏమైంది
- బిఆర్ఎస్ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ వెనకడుగు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వాస్తవానికి ఇది బీఆర్ ఎస్ ఓటమి తప్ప కాంగ్రెస్ గెలుపు కాదని చెప్పారు. బీఆర్ ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏదో మార్పు వస్తుందని నేను అనుకోవడం లేదన్నారు. ఎన్నికల టైంలో రేవంత్ రెడ్డి గ్రామగ్రామాన తిరుగుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విచారణ చేస్తాం అని చెప్పారు.. ఇప్పుడు డూప్ ఫైటింగ్ చేస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ జరిగిన భూలావాదేవీలపై విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ విచారణ చేస్తుందని తాను అనుకోవడం లేదని సందేహం వ్యక్తం చేశారు.

# మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో చుక్కెదురు

## అరెస్ట్‌పై హైకోర్టును ఆశ్రయించాలని సూచన

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాలు చేసిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన పిటిషన్‌ను కొట్టివేస్తూ శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని, హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ని అరెస్ట్ చేసింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.600 కోట్ల భూకుంభకోణానికి పాల్పడి అక్రమంగా సంపాదించిన డబ్బును విదేశాలకు తరలించినట్లు ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో ఆయనపై కేసు నమోదు చేసింది. అరెస్టు తప్పదని తేలడంతో రాజ్ భవన్‌లో ఆయన రెండు రోజుల క్రితం రాజీనామా చేశారు. అక్కడే ఉన్న ఈడీ అధికారులు ఆయన్ని అరెస్టు చేశారు. తొలుత హైకోర్టును ఆశ్రయించిన హేమంత్.. తరువాత పిటిషన్‌ని వెనక్కి తీసుకుని సుప్రీం తలుపు తట్టారు.ఆయన పిటిషన్‌పై విచారించిన కోర్టు.. తీర్పు వెలువరించింది. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో సోరెన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లైంది. ఇప్పటికే జేఎంఎం, కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలు తమ తదుపరి సీఎంగా మంత్రి చంపయి సోరెన్‌కు మద్దతు తెలిపారు. శుక్రవారం గవర్నర్ సమక్షంలో సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

# మోసపూరిత హామీలతో అధికారం

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మల్లారెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే అరు గ్యారేంటీలను అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అనడం సిగ్గు చేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. 30 ఏళ్ల నుంచి ఎంతో మంది లీడర్లను చూడవచ్చు కానీ తనలాంటి నాయకుణ్ణి చూడలేదని మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మండలం, చౌదరి గూడలో మేడ్చల్ కృతజ్ఞత సభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఘట్కేసర్‌లో రైల్వే బ్రిడ్జికి మోక్షం కల్పించామన్నారు. భారత్ జోడో న్యాయ యాత్ర చోడో యాత్ర అయిందని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నుంచి అందరూ వెళ్ళిపోయారన్నారు. రాష్ట్రంలో 46 వేల చెరువులు నిండు కుండలా ఉన్నాయని, అప్పు చేసి అయినా పేద ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని సూచించారు. లంకె బిందెలు ఉంటే పంచుకుందామని కాంగ్రెస్ నాయకులు వచ్చారని, అభివృద్ధి చేసినవారిని బొంద పెడతా అంటారా? అన్న ÷ర్ అయ్యారు. కేసులకు భయపడేది లేదని, ప్రజలకు అండగా ఉంటానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అతి పెద్ద నియోజక వర్గం మేడ్చల్ అని, కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రిని అయ్యానని, కరోనా సమయంలో ప్రజలందరినీ ఆదుకున్నామని మల్లారెడ్డి పేర్కొన్నారు. 61 గ్రామాల్లో సొంత నిధులతో రోడ్లు వేసామని, 125 ఆలయాలను నిర్మించామని, ఓటు అడుగక ముందే అన్ని హామీలు నెరవేర్చి ఓటు అడిగామని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడానికే తానున్నానని, రాజకీయాల కోసం, సినిమా డైలాగులు చెప్పడం లేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు.

# పుస్తక ప్రదర్శన వేదికకు గద్దర్ పేరు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గద్దర్‌కు పుస్తక ప్రదర్శన కూడా నివాళి అర్పించబోతున్నది. ఆయన పేరుతో వేదికను ఏర్పాటు చేయబోతోంది. సాహిత్యకారులు, పుస్తక ప్రియులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న పుస్తకాల జాతర మరో వారంలో ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ స్టేడియం వేదికగా ఈ నెల 9 నుంచి 19 వరకు 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పుస్తక ప్రదర్శన పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. పుస్తక ప్రదర్శన నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ పుస్తకాల పండుగ ప్రాంగణానికి ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరును, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల వేదికకు ఆధునిక తెలుగు నిఘంటుకర్త ఆచార్య రవ్వా శ్రీహరి పేరు పెట్టనున్నట్లు తెలిపారు.దీంతో ఇప్పుడు గద్దర్ అభిమానులు అభినందిస్తున్నారు.

# సైబర్ నేరాల్లో ఉన్నత విద్యావంతులు

## సిపి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సైబర్ నేరాల కట్టడికి సైబర్ క్రైమ్ బ్యూరో ఎంతో కృషి చేస్తోందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చాలా సైబర్ నేరాలు నమోదు అవుతున్నాయని చెప్పారు. సైబర్ నేరాల్లో రికవరీ అనేది బాధితులు ఫిర్యాదు చేసే సమయాన్ని బట్టి ఉంటుందని.. ఎక్కువగా ఉన్నత చదువులు చదివిన వారు, మధ్య తరగతి వారే నేరాల బారిన పడుతున్నారని వివరించారు. నేరాలు జరిగినప్పుడు స్పందించడం కంటే ముందుగానే అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కొత్తకోట శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొరియర్ నేరాలు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో ముందుగా భయాన్ని నింపి సైబర్ నేరగాళ్లు చోరీ చేస్తున్నారని వివరించారు. మరోవైపు ఈ నేరాల్లో తెలిందేంటంటే.. యుట్యూబ్ వీడియోలకు లైక్ చేయడం ద్వారా డబ్బులు వస్తాయని చెప్పి నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యమన్నారు డీజీపీ రవిగుప్తా. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సైబర్ నేరాలపై వర్క్ షాప్ చేపట్టారు. సైబర్ సెక్యూరిటీ సెల్ డైరెక్టర్ శిఖా గోయల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ రవిగుప్త పలువురు పోలీస్ ఉన్నత అధికారులు హాజరయ్యారు.

# హైదరాబాద్ చేరుకున్న జార?ండ్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

జార?ండ్ ఎమ్మెల్యేలు బేగంపేట్ ఎయిర్ పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేట్ కు చేరుకున్నారు. జార?ండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపదాస్ మున్షీ స్వాగతం పలికారు. జార?ండ్ ఎమ్మెల్యేలను బేంగపేట్ నుంచి శామీర్ పేట్ లోని రిసార్ట్స్ కు తరలించారు.శామీర్ పేట్ లోని లియోనియో హోటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్లో జార?ండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్ కుమార్ లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు జార?ండ్ రాజకీయ హైడ్రామాకు తెరపడింది. అధికార జేఎంఎం కూటమి శాసనసభా పక్ష నేత చంపై సోరేన్ జార?ండ్ కొత్త ముఖ్యమంత్రి గా శుక్రవారం (ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా

ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం

పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం

పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం

అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం

అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి

ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు

ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం

త్వరలోనే 500 కే గ్యాస్..ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు

**ఇంద్రవెల్లి, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామ న్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగొడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇంద్రవెల్లి సభలో బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మూడు, ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారని.. అలాంటి వాళ్లను ఊర్లలో వేప చెట్టుకు కట్టి కోదండం వేసి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన వచ్చినోళ్లను గ్రామాల్లో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం అని.. ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ ఎవరైనా మాట్లాడితే పళ్లు రాలకొట్టండని పిలుపునిచ్చారు. తెలంగాణలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి.. ప్రజలు తమవైపే ఉన్నారని చాటుకోవడానికి బీఆర్ఎస్ భగీరథ ప్రయత్నాలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ మాత్రం.. 'అసెంబ్లీ మాదే.. పార్లమెంట్ కూడా మాదే..' అని నిరూపించుకోవడానికి వ్యూహ రచన చేస్తోంది. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో తొలి సభ ఇంద్రవెల్లి నుంచే రేవంత్ ప్రారంభించారు. పోరుగడ్డ ఆదిలాబాద్ నుంచి ప్రచార హోరు మొదలు పెట్టారు. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సిఎం రేవంత్ పూరించారు. ఈ సభావేదికగా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రకటనలు చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ..మూడు నెలల్లో భారాస అధినేత కేసీఆర్ సీఎం అవుతారని కొందరు అంటున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా.. మంత్రి పదవి కూడా రాదన్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉంది. చరిత్ర పుటలో పౌరుషం గురించి

చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలి. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నాం. అమరవీరుల స్తూపం సాక్షిగా కేసీఆర్ పాలనను అంతం చేశాం. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించాం. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. 1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో అడవి బిడ్డలను పొట్టనపెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేను ఆనాడే క్షమాపణ చెప్పాం. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరిచేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారు. భారాస ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చింది. కేసీఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడవిబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి రూ.వేలకోట్లు దోచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదు.. అప్పుడే భారాస నేతలు శాపనార్థాలు పెడుతున్నారు. కేసీఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదు.. మేము 2 నెలల్లో ఎలా చేయగలం? 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ ప్రారంభిస్తారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తాం. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో, ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలి. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు.. ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి. భారాస ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టుపెట్టి కేసీఆర్ గులాంగిరి చేస్తారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి' అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.లక్ష కోట్ల దోపిడీతో.. గాలికి కొట్టుకుపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదని.. ఇది ప్రజా ప్రభుత్వం అని.. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం అన్నారు.. ప్రభుత్వం కూలిపోతుందని భ్రమల్లో, కలలో కేసీఆర్ ఉన్నారని.. కేసీఆర్ ఖాందాన్ మొత్తం వచ్చినా.. పండబెట్టి కొడతాం అంటూ హెచ్చరించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని.. ఎవడైనా చెప్పాడంటే మూతి పళ్లు రాలకొడతాం అంటూ వార్నింగ్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అక్రమ సంపాదనతో.. తన ఫాంహౌస్ కు సీఎం అవుతాడేమో కానీ.. కేసీఆర్ ఈ జన్మలో ఇక ముఖ్యమంత్రి కాడని.. కనీసం మంత్రి కూడా కాడన్నారాయన. ప్రజలకు కేసీఆర్ చేసిన పాపాలకు అనుభవించాల్సిందే అని.. అన్ని వర్గాలను నిట్టనిలువునా మోసం చేసి.. మళ్లీ సిగ్గు లేకుండా పదవి కావాలని కోరుకోవటం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో ఎంపీలను ఢిల్లీలోని మోదీకి తాకట్టు పెట్టాడంటూ చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ గాలి కూడా కేసీఆర్ ను తాకదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడిన రేవంత్ రెడ్డి.. అదే స్థాయిలో రెచ్చిపోయి వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. మోదీ ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు వేశారా అని రేవంత్ ప్రశ్నించారు.గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గలేదన్నారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీల బిడ్డలను ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసీలను ఆదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు.ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా ఆలోచించమని రేవంత్ రెడ్డి కోరారు. పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలికాప్టర్ నుంచి చూస్తే ఎడారిలా కనిపిస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు.10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సు పోస్టులనే భర్తీ చేశారా. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. కవిత ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీని చేసినప్పుడు అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో విద్యార్థులు గుర్తురాలేదా అని మండిపడ్డారు. త్వరలోనే లక్ష మంది మహిళలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇది ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం. గద్దర్ ఉసురుతగిలి పోయారు. 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 6 లోగా పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి ...

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం చెందిన పట్టభద్రులు ఫిబ్రవరి 6 గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్ట బద్రులకు దరఖాస్తుల పారాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల గడువు సమయం ఫిబ్రవరి 6లోగా పట్టభద్రులు తమ ఓటును తహసిల్దార్ కార్యాలయం నేరుగా గాని ఆన్ లైన్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టబద్రులు మరోసారి తమ ఓటు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.



చాలామంది పట్ట బద్రులు గతంలో ఓటు వేసినామని మరోసారి ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోకుండా ఉండరాదన్నారు. తప్పనిసరిగా పట్టభద్రులు విధిగా తమ ఓటును గడువులోగా నమోదు చేసుకోవాలన్నారు.

# చీటకోడూరు డ్యామ్ లో గుర్తు తెలియని శవం లభ్యం..?

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ మండలం చీటకోడూరు గ్రామ డ్యాంలో గురువారం రోజు తేది 01/02/2024 నాడు సాయంత్రం 5 గంటలకు జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చీటకొడురు డ్యాం లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది.శరీర రంగు చామనచాయ , ఎత్తు అందద 5.6" , వయసు సుమారు 40 నుండి 45 సం,, ఉండును. శరీరంపై ఎలాంటి దుస్తులు లేవు . ఇట్టి మగ వ్యక్తి శవం కి సంబంధించి ఎలాంటి వివరాలు తెలిసిన జనగామ పోలీస్ వారికి తెలుపగలరు. సంప్రదించాల్సిన నంబర్లు: ఇన్స్పెక్టర్ జనగామ: 8712685202. ఎస్ ఐ జనగామ : 8712685259. జనగామ పోలీస్ స్టేషన్: 8712685032 ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు.



# పార్టీ మారుతానంటూ దుష్ప్రచారం

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్‌కర్నూల్,అక్షిత ప్రతినిధి :**

తను బీఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని, అదంతా మీడియాలో తప్పుడు ప్రచారమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నాకు దైవసామానులు కేసీఆర్‌కు చెప్పకుండా నేను ఏ నిర్ణయం తీసుకోను అని స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంటుకు పోటీ చేయాలని అన్ని పార్టీల వారు అడుగుతున్నారు. ఇదంతా మీడియా సఅష్టించిన గ్లోబల్ ప్రచారం మాత్రమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్న ట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడు ఎక్కడ ఎవరితో పార్టీ మారతానని ఇప్పటివరకు చెప్పలేదని గుర్తు చేశారు. నాకున్న డబ్బులతో పేద ప్రజల బాగు కోసం ఉపయోగిస్తాను కానీ, పార్టీ పనులకు ఉపయోగించనని తెలిపారు. నేను ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో మాట్లాడినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు.

# ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ బిఆర్ఎస్ కార్యాలయంలోశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కేక్ కట్ చేసి బిఆర్ఎస్ నాయకులకు, అభిమానులకు కౌన్సిలర్లకు, కార్యకర్తలకు మిఠాయిలను పంపిణీ చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో మాజీ చైర్మన్, జడ్పిటిసి తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ, కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పిటి సి లలిత హాతిరాం నాయక్, మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య ఎన్ బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మండల రైతు బంధు అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మల్లేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ తోపాటు చైర్మన్ భార్గవ్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు మలగం రమేష్, ఉదయ్ భాస్కర్, సలీంతో పాటు డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు గోవింద్ రెడ్డి అమృత సత్యం భీమ్లా నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, మన్నెం లింగారెడ్డి, అంజాం రాజు, నవాబు, అయోధ్య, బంటు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిఆర్ఎస్ నాయకులకు, అభిమానులకు కౌన్సిలర్లకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సుఖేందర్రెడ్డి జన్మదినాన్ని సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో మాజీ చైర్మన్, జడ్పిటిసి తిప్పన విజయసింహరెడ్డి, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మోహ్సీన్ అలీ, కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పిటి సి లలిత హాతిరాం నాయక్, మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య ఎన్ బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మండల రైతు బంధు అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మల్లేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు మలగం రమేష్, ఉదయ్ భాస్కర్, సలీం, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు గోవింద్రెడ్డి, అమృత సత్యం, భీమ్లా నాయక్, మన్నెం శ్రీనివాస్రెడ్డి, మన్నెం లింగారెడ్డి, అంజంరాజు, నవాబు, అయోధ్య, బంటు వెంకన్న పాల్గొన్నారు.

# చెరువులో పడి గుర్తు తెలియని మహిళ మృతి

అక్షిత న్యూస్ రాయపర్తి (పర్వతగిరి)

పర్వతగిరి మండలం అన్నారం దుర్గా సమీపంలోని చెరువులో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది. మహిళ నలుపు రంగు పంజాబ్ డ్రెస్సులు ధరించి 22 30 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉందని ఈ మహిళా సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన పర్వతగిరి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని పర్వతగిరి పోలీసులు కోరారు.



# బాక్స్ డ్రైన్స్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**





శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని న్యూ పద్మ నగర్ కాలనీ నందు జరుగుతున్న బాక్స్ డ్రైన్స్ పనులను కాలనీ వాసులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇట్టి బాక్స్ డ్రైన్స్ ఎత్తు తగ్గించాలని వారు సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది. అధికారులచే చర్చించి తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు .అలాగే ఉదయ్ నగర్ కాలనీ బాక్స్ డ్రైన్స్ కూడా అతి త్వరలో జంక్షన్ దగ్గర కలపడం జరుగుతుంది అని తెలిపారు .అలాగే పనులు నెమ్మదిగా సాగడం జరుగుతున్నాయి అని పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే వరదనీటి ముంపు సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది అని తెలిపారు .ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని ,అట్టి బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రజలకు కొంత అసౌకర్యం కలిగింది అని వారు కూడా అధికారులకు పూర్తిగా సహకరించడం జరిగింది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి,రవి ముదిరాజ్, మల్లేష్ గౌడ్, ఉమ మాహేశ్వర్, నగేష్,శివ ,నిష్కాంత్ రెడ్డి ,జగదీష్ కాలనీ వాసులు శ్రవణ్ కుమార్ రెడ్డి, యాదయ్య, విజయానంద్ రెడ్డి,నారాయణ రెడ్డి, ఆంజనేయులు, నగేష్ ,శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సిపిని మర్యాపూర్వకంగా కల్సిన భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**



భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చలను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీస్ అధికారులు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

# మీలో ఒకడిని నేను మీ అందరి కష్టాల్లో మీకు తోడుగా ఉంటాను - మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో**

34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ లు 100 రోజులల్లో ప్రెవేశపెట్టక పోతే వదిలేదే లేదు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీష్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 1%ర్% ఉమ్మడి నల్లగొండ జిల్లా ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

**తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారం తో**

**అండర్- 9,11,13,15. బాయ్స్ అండ్ గర్ల్స్ (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు)**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆద్వర్యంలో స్థానిక కిరాణ మర్చంట్ అసోసియేషన్ హాల్, తాళ్లగడ్డ, సూర్యాపేటలో ఆదివారం నాడు జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్ అండర్- 9,11,13,15. బాయ్స్ అండ్ గర్ల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్. సతీష్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఆదివారం ఉదయం10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు యల్. సతీష్‌కుమార్ సెల్ : 8555008996, 9394753343 సంప్రదించాలని కోరారు.

# బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘునాయకులు

**సూర్యాపేట/అక్షితప్రతినిధి:**



గ్రామీణ వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు బడ్జెట్ కేటాయింపులో చవతి తల్లి ప్రేమ చూపించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూవ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని గ్రామీణ ఉపాధి హామీ పనులను పట్టణ ప్రాంతాల విస్తరణకు వందరోజుల పనిని రెండు వందల రోజులకు పెంచి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వడం కోసం అదనపు నిధులను కేటాయించాలని కోరుతున్న డిమాండ్ ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు రాయితీలను ప్రతిపాదించిన సీతారామన్ రైతులకు పేదల పెన్షన్లు, రేషన్ షాపుల కిచ్చి సబ్సిడీ ఆహార ధాన్యాలను తగ్గించడం సిగ్గుచేటని విమర్శించారు. పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయకుండా పెరిగే ధరల కనుగొనగా కనీస వేతనాలను రివైజ్ చేసి పెంచకుండా ఏ విధంగా ఆర్థిక సామాజిక అసమానతులను రూపుమాపుతారో వివరణ ఇవ్వాలనికేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వలస కార్మికుల నియంత్ర ఉచిత విద్య,వైద్యం మెరుగుపరచడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు విస్తరింపజేయాలని ప్రతిపాదనను ఆర్థిక శాఖ మంత్రి పట్టించుకోకపోవడం లో అర్థం లేదన్నారు. ప్రైవేటు విద్యా, ఉపాధి రంగాలలో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు అమలు చేయకుండా సామాజిక అసమానతులను ఆర్థికస్మానితులను ఏవిధంగా తగ్గించడానికి అవకాశం ఉందో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. ప్రతి పేదవాని ఎకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తాం,విదేశాల నుండి నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తాం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు ఎంతవరకు వచ్చిందనేది ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బిజెపి మోసపూరిత విధానాలకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిపులుసు సత్యం, కెవిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి కోట గోపి, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎలుగురి గోవింద్, పట్నం డెవలప్మెంట్ జిల్లా కన్వీనర్ జె, నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, సిఐటియు పట్టణ కన్వీనం తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులుగా పూదరి ధనుంజయ్ నియామకం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

బహుజన సమాజ్ పార్టీ నూతన నాంపల్లిమండల అధ్యక్షునిగా మండలంలోని దామెర గ్రామానికి చెందిన పూదరి ధనుంజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు చిలక రాజు శివ అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి ఆందోజి శంకరాచారి పాల్గొని వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ధనుంజయ్ మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి నాకు ఈఅవకాశం ఇచ్చిన పెద్దలకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీని ముందుకు తీసుకు వెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్తకు అన్నివేళలా ఆపదైన సాపతైన అందుబాటులో ఉంటానని వచ్చే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా ఏమిటో చాటి చెప్పి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూదరి అంజన్ కుమార్, పొంగువల లింగస్వామి, పూదరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలి. ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా,ఏసిపి భోజరాజు, సూచనల మేరకు ఈ సికేఎం కాలేజీ నుండి దేశాయి పేట రోడ్ పైన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లకు తమ వాహనముల యొక్క వేగమును నియంత్రించుట, రోడ్ పైన ఇసుక పడకుండా జాగ్రత లు తీసుకోవాలని దాని వలన జరిగే రోడ్ ఆక్సిడెంట్ లకు కారణం కాకూడదని తమ ట్రాక్టర్లను కాలేజి దగ్గర మాత్రమే ఉంచాలని ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసుల తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కార్యకర్తలను కంటికి రేప్పాలా కాపాడుకుంట -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ , అక్షిత బ్యూరో**



ఖిల్లా వరంగల్ :37 వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, అంతేకాకుండా మీకు ఎ చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ లు 100 రోజులల్లో అమలుచేయక పోతే వదిలేదే లేదు అని పేర్కొన్నారు..అలాగే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండగా ఉంటామని, పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని అన్నారు. బారాస కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాద భీమా పథకం ద్వారా బిళ్ళ శ్రావణ్ తండ్రి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా మంజూరు అయినా 2లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని బిళ్ళ శ్రావణ్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బిళ్ళ శ్రీకాంత్ , డివిజన్ ఇంచార్జి బిల్లా రవి,డివిజన్ అధ్యక్షుడు విజయ్ , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# స్పెషల్ ఆఫీసర్ దేశీ రెడ్డికి స్వాగతం పలికిన. నర్మెట పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్.....

**నంగునూరు , అక్షిత ప్రతినిధి:**



ఈరోజు నర్మెట్ట గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ గా దేశిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జ్ ఉన్న పంచాయతీ సెక్రటరీ సుద్దాల శ్రీకాంత్ స్వాగతం పలికి పువ్వుల గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా దేశీ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం పి టి సి శనిగరం బాబు గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ భేష్....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి :**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మ నిర్భర బడ్జెట్ అని బీజేపీ మండల ఉపాధ్యక్షులు ముక్క అనిల్ అన్నారు. శుక్రవారం నంగునూర్ లో ముక్క అనిల్ మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దేశంలోని ప్రజలందరినీ సంతోషపరచిందని బడ్జెట్ లో మహిళలకు రైతులకు పెద్దపిట వేసిందని అనవసరమైన ఉచితాలు పక్కకు పెట్టి ప్రజలు ఆర్థిక పరివృష్టి పొందటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.

# గ్రామపంచాయతీ ఇన్చార్జిగా మండల ఎంపీడీవో దండు జితేందర్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మాడుగులపల్లి గ్రామం గ్రామపంచాయతీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మాడుగులపల్లి మండల ఎంపీడీవో దండు జితేందర్ రెడ్డి ని స్వాగతిస్తూ వారిని శాలువాతో సన్మానం చేసి మాడుగులపల్లి లో గ్రామంలో ఉన్న ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించాలని వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఖాసిం, బిల్ కలెక్టర్ నిర్మల, గ్రామపంచాయతీ సిబ్బంది దర్శనం సైదులు, కృష్ణ పాల్గొన్నారు.



# పాల్వాయి రజనీ కుమారికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**


నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమీషన్ మెంబర్ గా నియమించబడిన సూర్యాపేట కు చెందిన సీనియర్ నాయకురాలు పాల్వాయి రజనీకుమారి టిపిఎస్సి మెంబర్ హోదాలో మొదటిసారిగా శుక్రవారం.సూర్యాపేట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పలువురు నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు రాజా, బైరు వెంకన్న, కాకి క్రపాకర్ రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వర రావు, పోలబోయిన నర్సయ్య యాదవ్, తప్పి గాంధి, ఆయుభ్ ఖాన్, దాసోజు జానకిరాములు, బోళ్ల శ్రీనివాస రెడ్డి, ఆది సత్యం మునిర్ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, మోదుగు వెంకట రెడ్డి, రాము, రంగారావు లు పాల్గొని పాల్వాయి రజనీ కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మూడు దశాబ్దాల నుండి ప్రజలకు సేవజేస్తున్న రజనీ కుమారి సేవలను గుర్తించి టిపిఎస్సి మెంబర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# కేంద్ర బడ్జెట్ ఎవరికి మేలు చేస్తుంది?



పద్దెనిమిదవ లోక్‌సభ ఎన్నికలకు దేశం, రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చే ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను సమర్పించాలి. మోడీ ప్రభుత్వం వచ్చాక బడ్జెట్ ప్రాసంగికత బాగా తగ్గిపోయింది. ప్రభుత్వ ప్రకటనలు చాలా వరకు బడ్జెట్‌కు వెలుపలే జరిగిపోతున్నాయి. ప్రభుత్వం పార్లమెంటును చాలా వరకు విస్మరిస్తోంది. ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తాజాగా విడుదల చేసిన 'ఇండియన్ ఎకానమీ-యాన్ ఓవర్ వ్యూ' నివేదిక దీనికి ఉదాహరణ. ఎప్పటిలాగే బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి. ఈ సంప్రదాయానికి బ్రేక్ వేస్తూ రెండు రోజుల క్రితం పార్లమెంట్ వెలుపల ఆర్థిక సర్వే తరహాలో ఓ నివేదికను ప్రధాన ఆర్థిక సలహాదారు విడుదల చేశారు.రాబోయే సంవత్సరాల్లో భారత దేశం ఏడు శాతానికి పైగా ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని, మూడేళ్లలో ఆర్థిక వ్యవస్థ పరిమాణం ఐదు ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు.

ప్రస్తుత సంవత్సరం మొత్తం ఆర్థిక వృద్ధి మార్కెట్ ధరల ప్రకారం (ద్రవ్యోల్బణానికి అనుగుణంగా) 10.5 శాతంగా ఉంటుందని గత బడ్జెట్‌లో, ఆర్థిక మంత్రి అంచనా వేశారు. ఇప్పటికే విడుదల చేసిన గణాంకాలను బట్టి చూస్తే ప్రస్తుత ఏడాది వృద్ధి తొమ్మిది శాతం లోపే ఉండనుంది. ఇది మోడీ ప్రభుత్వ ప్రకటనలలోని డొల్లతనాన్ని బయట పెడుతోంది. భారత ఆర్థిక వ్యవస్థ 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుందని ఇటీవల బిజెపి నేతలు, మంత్రులు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన సంగతి కూడా గుర్తుంచుకోవాలి.

గత ఐదేళ్లలో మొత్తం దేశీయ ఆదాయంలో 18 శాతం వృద్ధిని ప్రభుత్వం ముందుకు తెస్తున్నది. దీనివల్ల ఎవరికి లబ్ధి చేకూరిందనేది పరిశీలించాలి. ఆర్థిక వ్యవస్థ చలనశీలతపై అధికారిక పరిశోధనలు చేసే ప్రైవేట్ ఏజెన్సీ 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' (సిఎమ్ఐఇ) ప్రకారం, దేశంలో ఐదు సంవత్సరాలలో ఉపాధి వృద్ధి శూన్యం. దీనికి కోవిడ్ మహమ్మారిని మాత్రమే నిందించలేం. 2019కి ముందు ఉపాధి పరిస్థితి దారుణంగా ఉండేది. యుపిఎ హయాంతో పోల్చితే మోడీ ప్రభుత్వం ఆర్థిక వృద్ధిని రెట్టింపు చేసిందని చెబుతుండగా, ఉపాధి వృద్ధి సగానికి పడిపోయింది. 100 మంది కార్మికులు చేసిన పనిని కొత్త టెక్నాలజీలను ఉపయోగించి 50 మంది చేస్తున్నారు. ప్రభుత్వం లాభాపేక్షతో పెట్టుబడిదారీ దోపిడీకి పాల్పడుతోంది. ప్రైవేటీకరించడం, కార్మిక చట్టాలను సరళీకరించడాన్ని ప్రభుత్వం లాభాలుగా చెప్పుకుంటున్నది. కానీ నిరుద్యోగం పెరుగుతు న్న దేశంలో మార్కెట్ మందకొడిగా ఉంది. దేశంలో విలాసవంతమైన కార్ల అమ్మకాలు పెరుగుతున్నాయి. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్ల విక్రయాలు పడిపోతున్నాయి. విలాసవంతమైన వస్తువులు ఎక్కువగా అమ్ముడవుతుండగా, మధ్యతరగతి, సామాన్య ప్రజలు ఉపయోగించే ఉత్పత్తులకు మార్కెట్ తగ్గిపోతోంది. వృద్ధిలో ధనవంతులు మాత్రమే లబ్ధిదారులు. ఈ నేపథ్యంలోనే జిడిపి లో మూడు శాతం ఖర్చు చేసినా 4 కోట్ల మందికి ఉపాధి కల్పించవచ్చని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ అభిప్రాయపడ్డారు. నిరుద్యోగిత రేటు 10 శాతంగా పరిగణిస్తే వెంటనే 4 కోట్ల మందికి ఉపాధి కల్పించాలి. ప్రస్తుత ఏడాది జిడిపి ని పరిశీలించినట్లయితే దీని కోసం 9.6 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సరిపోతుంది. కార్పొరేట్లకు పన్ను మినహాయింపులు ఇవ్వడానికి, బ్యాంకుల్లో మొండి బకాయిలను మాఫీ చేసేందుకు ప్రభుత్వ ఖజానా నుంచి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా ప్రభుత్వం నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. బడ్జెట్‌కు ముందు, ప్రధాన స్రవంతి మీడియా చర్చల నిండా కార్పొరేట్ల ఆందోళనలు, అంచనాలే. 2022-23 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2017లో కేంద్రం ప్రకటించింది. ఈ ప్రకటన ప్రభావంపై గణాంకాలు విడుదల చేయలేదు. రైతుల అనుభవంలో ఆదాయానికి గండి పడుతోందని రైతు సంఘాలు ఎత్తి చూపుతున్నాయి. విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి ర్గంగాల నుంచి ప్రభుత్వం క్రమంగా తప్పుకుంటున్నది. పెట్రోలియం ఉత్పత్తులపై ప్రత్యేక సుంకం పెంపుదల కేంద్రానికి ఆదాయం పెరగడానికి దారితీసింది, అయితే ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకుంది. రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న ప్రతికూల వైఖరిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రత్యక్ష పన్నుల ద్వారా కేంద్రానికి ఆదాయం పెరుగుతోంది. 2022-23లో ప్రత్యక్ష పన్నుల రూపంలో రూ.19.72 లక్షల కోట్లు వచ్చాయని కేంద్రం పేర్కొంది. 7.78 కోట్ల మంది ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేశారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు మినహాయింపులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందా అనే ప్రశ్న కూడా తలెత్తుతున్నది.

## కోటి కుటుంబాలకు ఏటా రూ.18 వేలు ఆదా..


### రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌తో ప్రయోజనాలిలా..!

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథకం కింద గృహ అవసరాలకు ప్రతి నెలా ఉచితంగా 300 యూనిట్ల విద్యుత్ అందించడమే తమ లక్ష్యం అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. దీంతో ప్రతి కుటుంబానికి రూ.18 వేల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెడుతూ %--%ప్రధానమంత్రి సూర్యోదయ యోజన పథకం కింద కోటి ఇండ్లకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఇన్‌స్టాల్ చేస్తామని చెప్పారు.దీనివల్ల ప్రతి కుటుంబానికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభించడంతోపాటు ఏడాదిలో రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకూ ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ రూఫ్ టాప్ సోలార్ యూనిట్లతో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో మిగిలిన కరంట్‌ను విద్యుత్ పంపిణీ వ్యవస్థలకు అమ్ముకోవచ్చుని చెప్పారు. గత నెల 22నలో అయోధ్యలో చారిత్రక రామ మందిర ప్రాణప్రతిష్ఠ తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో %--%ప్రధానమంత్రి సూర్యోదయ యోజన%--% పథకం ప్రకటించారు. దాని కొనసాగింపుగానే ఈ పథకం వివరాలు వెల్లడిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.%--%విద్యుత్ వెహికల్స్ బ్యాటరీల చార్జింగ్ కోసం ఈ పథకం సహాయకారిగా నిలుస్తుంది. భారీ స్థాయిలో విద్యుత్ చార్జింగ్ కేంద్రాల స్థాపనకు ఉపకరిస్తుంది. విద్యుత్ చార్జింగ్ కేంద్రాల స్థాపనతోపాటు విద్యుత్ చార్జింగ్ మౌలిక వసతుల కల్పన, విద్యుత్ చార్జర్ల తయారీ, ఇన్‌స్టలేషన్, ఆయా కేంద్రాల నిర్వహణ, సాంకేతిక నైపుణ్యంతోపాటు యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు వీలు కలుగుతుంది%--% అని చెప్పారు. 2070 నాటికి విద్యుత్ తయారీ, వినియోగంలో పూర్తి స్థాయిలో కర్బన ఉద్గారాల నియంత్రణకు దారి తీస్తుందని చెప్పారు.



# కునారిల్లిన కీలక రంగాలు..

## 14 నెలల కనిష్ఠానికి ఎనిమిది మౌలిక రంగాల వృద్ధి



**న్యూఢిల్లీ,**

దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన వనరుల్ని, ముడి పదార్థాలను అందించే కిలకమైన ఎనిమిది మౌలిక రంగాల వృద్ధి నెమ్మదిస్తున్నది. 2023 డిసెంబర్‌లో ఈ రంగాల వృద్ధి 3.8 శాతం మాత్రమే వృద్ధిచెందింది. ఇది 14 నెలల కనిష్ఠస్థాయి. ముడి చమురు, విద్యుత్, ఉక్కు, సిమెంటు రంగాల బలహీనమైన పనితీరుతో ఈ రంగాలు వృద్ధి పడిపోయినట్టు బుధవారం విడుదలైన అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 నవంబర్‌లో మౌలిక రంగాలు (బొగ్గు, ముడి చమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్) 7.9 శాతం వృద్ధిచెందగా, 2022 డిసెంబర్‌లో 8.3 శాతం వృద్ధి సాధించాయి. 2022 అక్టోబర్‌లో నమోదైన 0.9 శాతం వృద్ధి రేటు తర్వాత కనిష్ఠానికి తగ్గడం 2023 డిసెంబర్‌లోనే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో ఈ ఎనిమిది రంగాల వృద్ధి ఫ్లాట్‌గా 8.1 శాతం వద్ద నమోదయ్యింది. డిసెంబర్ నెలలో బొగ్గు, రిఫైనరీ, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి రేటు తగ్గగా, సహజవాయువు ఉత్పత్తి మాత్రం పెరిగింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపీ)లో ఈ రంగాల భాగం 40.27 శాతం మేరకు ఉన్నది. మౌలిక రంగాల బలహీన వృద్ధి ఫలితంగా 2023 డిసెంబర్‌లో ఐఐపీ వృద్ధి రేటు 1-3 శాతం మధ్య పరిమితమవుతుందని అంచనా వేస్తున్నట్టు ఇక్రా చీఫ్ ఎకానమిస్ట్ అదితి నాయర్ చెప్పారు.

## ఆకట్టుకున్న బ్యాంక్ ఆఫ్ బరోడా


### మూడో త్రైమాసికంలో రూ.4,579 కోట్ల లాభం

**న్యూఢిల్లీ,**

ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,579 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,853 కోట్ల కంటే 19 శాతం అధికంగా నమోదైనట్లు బ్యాంక్ పేర్కొంది. ఏడాది క్రితం రూ.27, 092 కోట్లుగా ఉన్న బ్యాంక్ ఆదాయం గత త్రైమాసికంలో రూ.31,416 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.23,540 కోట్ల నుంచి రూ.28,605 కోట్లకు పెరిగినట్లు వెల్లడించింది. అలాగే బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 4.53 శాతం నుంచి 3.08 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.99 శాతం నుంచి 0.70 శాతానికి దిగొచ్చినట్లు పేర్కొంది. మరోవైపు, బ్యాంక్ క్యాపిటల్ అడెక్వసీ రేషియో 14.93 శాతం నుంచి 14.72 శాతానికి తగ్గింది. గత త్రైమాసికంలో బ్యాంక్ మొండి బకాయిలను పూడ్చుకోవడానికి కేవలం రూ.50.49 కోట్ల నిధులు మాత్రమే వెచ్చించింది.

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda

## ఆహార వస్తువుల ధరల వల్లే పైపైకి రిటైల్ ద్రవ్యోల్బణం..!



కేంద్ర ప్రభుత్వం చురుగ్గా చర్యలు చేపట్టడం వల్లే ద్రవ్యోల్బణం నియంత్రణ స్థాయికి దిగి వచ్చిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. గురువారం వచ్చే ఆర్థిక సంవత్సరా (2024-25) తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ ఈ సంగతి వెల్లడించారు. ద్రవ్యోల్బణం దిగి వచ్చిందని తెలిపారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణ స్థాయి 4-2 శాతం మధ్యకు తీసుకు రావాలని ఆర్బీఐకి కేంద్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిందన్నారు. డిసెంబర్ నాటికి గత నాలుగు నెలలుగా శరవేగంగా రిటైల్ ద్రవ్యోల్బణం 5.69 శాతానికి పెరుగుతూ వచ్చింది. దీనికి కూరగాయలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాల ధరలు పెరగడమే కారణమని అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం పెరిగిపోవడంతో 2022తో పోలిస్తే గత నవంబర్ నెల రిటైల్ ద్రవ్యోల్బణం 5.72 నుంచి 5.55 శాతానికి దిగి వచ్చిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) తెలిపింది. 2022 డిసెంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం 4.19 శాతం ఉంటే 2023 డిసెంబర్ నెలలో 8.7 శాతానికి పెరిగిందని పేర్కొంది. గత ఆగస్టు రిటైల్ ద్రవ్యోల్బణం 6.83 శాతం ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరింది.

## పీఎం కిసాన్ పథకం కింద రూ.11.8 కోట్ల పంపిణీ..

పంటల సాగులో అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ యోజన పథకం కింద 11.8 కోట్ల మంది రైతులకు ఆర్థిక సాయం అందజేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంట్లో తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఈ సంగతి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న అతిపెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) పథకాల్లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) ఒకటి అని తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు మూడు విడుతల్లో ఎకరానికి రూ.6,000 నగదు బదిలీ చేస్తున్నదని తెలిపారు. 2019 ఫిబ్రవరిలో అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ సమర్పించిన బడ్జెట్ ప్రకారం ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో ఈ నిధులు బదిలీ చేస్తున్నారు. 2018 డిసెంబర్ నుంచే ఈ పథకం అమల్లోకి వచ్చింది.

# కాల్చుకు తిన్నవాళ్లే కన్నీళ్లు కార్చినట్టు..

1981 ఏప్రిల్ 20, సోమవారం. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతం ఇంద్రవెల్లిలో సంత జరుగుతున్నది. అదే రోజు ఆదివాసీల చట్టబద్ధమైన హక్కుల కోసం గిరిజన రైతు కూలీ సంఘం బహిరంగసభకు పిలుపునిచ్చింది. మొదట పోలీసులు సభకు అనుమతి ఇచ్చారు. తర్వాత చివరి నిమిషంలో అనుమతి రద్దు అన్నారు. అప్పటికే ఆదివాసీ గూడేల్లో ప్రచార సాధనాలు అంతగా లేని రోజుల్లో నోటిమాట ద్వారానే నెల రోజుల ముందు నుంచి ప్రచారం జరిగింది. దీంతో ఇంద్రవెల్లికి వేలమంది ప్రజలు చేరుకున్నారు. పోలీసులు జనాన్ని కట్టడి చేసే క్రమంలో అరగంట పాటు కాల్పులు జరిపారు. దీంతో అనేకమంది ఆదివాసీలు ప్రాణాలు కోల్పోగా వందలమంది గాయపడ్డారు.ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం మరణించినవారు 13 మంది కాగా, గాయపడ్డవారు 200 పైచిలుకు. అనధికారిక లెక్కల ప్రకారం మరణించిన వారు 60 మంది. ఆదివాసీ సంఘాలు సేకరించిన లెక్కల ప్రకారం 20 మంది. ఈ సభలో గజ్జెకట్టి పాడింది దివంగత ప్రజా యుద్ధనౌక గద్దర్. ఆ కాల్పులు జరిపింది కాంగ్రెస్ పార్టీ హయాంలో. ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించింది. ప్రతిపక్షాలు, ప్రజాహక్కుల సంఘాలు, సాహితీలోకం 'స్వతంత్ర భారత జలియన్‌వాలా బాగ్' అంటూ ఆ ఘటనను నిరసించింది. ఆ తర్వాత గద్దర్ స్వయంగా ఇంద్రవెల్లి కొండల్లో 'దండూ పుట్టింది .. నేస్తమా రావా.. దండు దండుకు 70 చేతులు పుట్టాయో' అని పాటకట్టి అనేక వేదికల మీద పాడారు.

తెలంగాణలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఇంద్రవెల్లి సభ హంతకులే సంతాపసభ పెట్టినట్టు ఉన్నది. సుమారు 43 ఏండ్ల కిందట 1981 ఏప్రిల్ 20న గోండులపై జరిగిన ఆనాటి మారణకాండ, ఈతరం వారికి చెప్పాల్సిన బాధ్యతతో చరిత్ర పుటలను మరొక్క మారు తిప్పి సత్యాన్ని సాక్షాత్కరించేందుకే ఈ నా ప్రయత్నం.తెలంగాణలో గోండుల హక్కుల పోరాటాల చరిత్రకు నిలువెత్తు నిదర్శనం కుమ్రం భీం. నిజాం పాలనలో తమ జాతివారిని గోండుయేతరుల నుంచి రక్షించుకునేందుకు జరిగిన వీరోచిత పోరాటం తెలంగాణ ప్రజానీకానికి సుపరిచితం. కుమ్రం భీంతో పాటు ఎంతో మంది చేసిన ప్రాణత్యాగం ఫలితంగా 1940లో అప్పటి నిజాం ప్రభుత్వం ప్రముఖ ఆంథ్రోపాలజిస్ట్ హైమన్‌డార్ఫ్‌ను గిరిజనులు, ఆదివాసీల సమస్యల గురించి అధ్యయనం చేసేందుకు నియమించింది. హైమన్‌డార్ఫ్ నివేదికను అనుసరించి 'హైదరాబాద్- ట్రైబల్ ఏరియాస్ దస్తర్-ఉల్-అనర్' అనే చట్టాన్ని తెచ్చింది నిజాం ప్రభుత్వం. గోండు, ఇతర ఉపజాతులు నివసించే నోటిఫై చేసిన ప్రాంతాల్లో ఒక ఏజెంట్ ద్వారా పరిపాలన కొనసాగేలా చట్టం చేసింది. ఆ చట్టాన్ని అనుసరించి కోర్టులకు కానీ, రెవెన్యూ శాఖకు కానీ ఆ నోటిఫై చేసిన ప్రాంతాలపై ఎలాంటి హక్కులు ఉండవు. 1946-48లో నిజాం వ్యతిరేక ప్రజా-రైతు పోరాటాలు అదిలాబాద్ వరకు విస్తరించాయనేది చారిత్రక సత్యం. 1949లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన అనంతరం 'ది 1949 ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్' ప్రకారం కలెక్టర్‌ను ఏజెంట్‌గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. తదనంతరం ఆ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. 1981లో ఇంద్రవెల్లిలో జరిగిన సంఘటనలు ఆ చట్టాలు నిర్వీర్యం చేయడం వలన జరిగాయని చరిత్రకారులు భావిస్తున్నారు.తెలంగాణ ప్రజానీకం అభీష్టాలకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రజల పోరాటాలను విస్మరించి, ఆ పోరాటాలను అణచివేసి, ఫజల్ అలీ కమిషన్ సిఫారసులను తుంగలోకి తొక్కి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణను ఆంధ్రా ప్రాంతంలో బలవంతం గా 1956లో విలీనం చేసింది. 1969లో ఉవ్వెత్తున లేచిన తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసేందుకు తుపాకీ గుండ్లతో వందలాది మందిని పొట్టన పెట్టుకున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే.దానికి ప్రతీకగానే గన్‌పార్క్‌లో అమర వీరుల స్థూపం కట్టారనేది అందరికీ తెలిసిన సత్యం. తదనంతరం జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత, ఎమర్జెన్సీ వలననే తెలంగాణ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలు, నక్సలిజం, పౌరహక్కుల సంఘాల ఉద్యమాలు మొదలైనవి ఉనికిలోకి వచ్చాయనేది చారిత్రక సత్యం.అప్పటి కాంగ్రెస్ అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తిన ప్రజాయుద్ధ నౌకనే గద్దర్. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు గద్దర్‌ను ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురిచేశాయనేది చరిత్రపుటల్లో లిఖించి ఉంది. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గద్దర్‌పై కాల్పులు జరిగాయి. చంద్రబాబు ప్రభుత్వ దుశ్చర్యలను ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఖండించిన దాఖలాలు లేవు. ఆరోజు ప్రజాసంఘాలు, లెఫ్ట్ మాత్రమే గద్దర్ వెంట రక్షణగా నిలబడ్డాయి.ఇలా అనేక పోరాటాలు తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న సందర్భంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో గోండు ప్రజల పోరాటాలు కొనసాగాయి. అదిలాబాద్ నుంచి 35 కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఏప్రిల్ 20, 1981లో గోండు మహాసభలకు ఇంద్రవెల్లిలో రైతుకూలీ సంఘం పిలుపునిచ్చింది. ఆ సభ నిర్వహించేందుకు పోలీసు, ప్రభుత్వ అనుమతులు కూడా తీసుకుంది. 1981 మార్చిలోనే ఈ సభల గురించి పోస్టర్లు, కరపత్రాలు పంచి పెద్దఎత్తున ప్రచారం చేసింది. ఏప్రిల్ 19 నాటికే వేలమంది గోండులు ఇంద్రవెల్లి పరిసర ప్రాంతాలకు చేరుకున్నారు. అయితే పోలీసులు 19వ తేదీ రాత్రి ఆ అనుమతులు రద్దు చేసి ఆదివాసీలు శాంతియుతంగా తలపెట్టిన సభకు విఘాతం కలిగించారు. ఆ సందర్భంలో జరిగిన అలజడి నెపంతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విచక్షణారహితంగా కాల్పులు జరిపించింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 మంది మరణించగా 200 మంది క్షతగాత్రులయ్యారు. ప్రతిష్ఠాత్మకమైన ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి (ఈపీడబ్ల్యూ) కరస్పాండెంట్ ఎం.రఘురామ్ ఇంద్రవెల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పరిశోధనాత్మక వ్యాసం రాయగా, 'కార్నేజ్ ఎట్ ఇంద్రవెల్లి' ఏ రిపోర్ట్ పేరిట 1981, జూన్ 13న అది ప్రచురితమైంది. ఇంద్రవెల్లి కాల్పుల్లో 250 మందికి పైగా మరణించారని, వందలమంది తుపాకీగుళ్ల పాలయ్యారని, వారిలో అధికులు మరణించే అవకాశమే ఎక్కువ అని, వారు పోలీసులకు భయపడి దవాఖానలో చికిత్స తీసుకునేందుకు రాకపోవడమే అందుకు కారణమని తెలిపారు. ఈ ఘటన పోలీసు కాల్పులుగా చూడలేమని, ఇలాంటి మారణహోమాన్ని రాజకీయ నిర్ణయంగా చూడాలని, దీనికి పూర్తి బాధ్యత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తేల్చిచెప్పారు.తెలంగాణలో నక్సలిజం వైపు యువత అడుగులు వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ వివక్ష, అణచివేతలే కారణం అయ్యాయి. పచ్చని తెలంగాణను ఎండబెట్టి ప్రాజెక్టులు కట్టి ఆంధ్రాకు నీళ్లు తరలించారు. దీంతో తెలంగాణ అన్నిరంగాలలో నష్టపోయింది. యువత అడవులపాలు, రైతులు, రైతు కూలీలు వలసల పాలయ్యారు. నక్సల్స్‌ను అణచివేసే క్రమంలో ఈ దేశంలో ఎన్‌కౌంటర్లకు నాంది పలికింది కూడా కాంగ్రెస్ పార్టీనే కావడం గమనార్హం.2001లో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన తర్వాత టీఆర్‌ఎస్ (ప్రస్తుత బీఆర్‌ఎస్) పార్టీతో పొత్తు పెట్టుకుని అధికారం రాగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి కాలయాపన చేసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షకు దిగొచ్చి 2009 డిసెంబరు 9న తెలంగాణ ప్రకటించి, సోనియాగాంధీ పుట్టినరోజు కానుక అని ప్రకటించి, ఆ తర్వాత ఆంధ్రా ఆధిపత్య శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గి డిసెంబరు 23న తెలంగాణ ఏర్పాటును వెనక్కు తీసుకుని కమిటీల పేరుతో కాలయాపనకు తెరలేపారు. అప్పటి నుంచి 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన ఉద్యమంలో అనేకమంది తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకుని తెలంగాణ ఆకాంక్షను ప్రపంచానికి చాటారు. ఈ చావులన్నింటికీ కారణం కాంగ్రెస్ పార్టీ.తెలంగాణలో చిందిన ప్రతి రక్తపుచుక్క, పారిన నెత్తుటి ధారల వెనుక ఉన్నది కాంగ్రెస్ పార్టీనే. ఏ రోజు, ఏ ఊర్లో ఎన్‌కౌంటర్ జరుగుతుందో? ఏ బిడ్డ నేలకు ఒరుగుతాడో? ఏ తల్లి పేగుబంధం తెగిపోతుందో? తెలియని విషాదఛాయలలో తెలంగాణ గడిపింది.'ఎట్లా బతుకుడు ఎలా బతుకుడు తెలంగాణ జిల్లాలోన.. లాఠీ తూటాల రాజ్యమాయె తెలంగాణ పల్లెలోన.. మీసం మొలిసిన కొడుకుల జూసి ఆశలెన్నో పెంచుకుంటే.. సదువుకొని గొప్పోల్లయి సాత్తరని కలలుకంటె.. కన్నందుకూ కంటిపాపలా కాటికైనా మొయ్యకుండా.. గుండెకోత మిగిలిపాయె తెలంగాణ జిల్లాలోన.. అయ్యా.. అవ్వకు ఆశే లేదు తెలంగాణ పల్లెల్లోన.. తుపాకుల మోతలతోన తూరుపు తెల్లారవట్టె.. గుట్ట పక్కన శవం జూసి గుర్తుపట్టుడు కష్టమాయె.. కాలి మీద పుట్టుమచ్చలు తెలంగాణ జిల్లాలోన.. కన్నాకొడుకుల రూపు తెలిపె తెలంగాణ పల్లెలోన'.. అన్న పాటలు పాడుకోవాల్సిన పరిస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ అన్న విషయం తెలంగాణ సమాజం ఇప్పట్లో మరిచిపోదు. అబద్ధపు హామీలు, అవాస్తవ ప్రచారాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 54 రోజుల పాలనలో ఏదో సాధించినట్టు ఇంద్రవెల్లిలో సభ నిర్వహించడం గర్హనీయం. ముందు ఇంద్రవెల్లి కాల్పులకు కారణం అయిన కాంగ్రెస్ పార్టీ నాటి ఘటనపై ఆదివాసీలకు క్షమాపణ చెప్పాలి. ఇంద్రవెల్లిలో సభలు పెట్టి, గద్దర్ పేరిట అవార్డులు ఏర్పాటు చేయడం మూలంగా కాంగ్రెస్ తన పాపాలు కడిగేసుకోవాలని భావిస్తే అది అత్యాశే. తెలంగాణను ఆంధ్రలో చేర్చడం, తెలంగాణ వనరులు, ఉద్యోగాలు దోచిపెట్టడం, తెలంగాణ బిడ్డలు అడవిబాట పట్టడానికి, ప్రజలు వలసబాట పట్టడానికి, గద్దర్ కాలికి గజ్జె కట్టడానికి, వందలు, వేల ఎన్‌కౌంటర్లు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలు, తెలంగాణ బిడ్డల మరణాలకు ఒకే ఒక కారణం కాంగ్రెస్ పార్టీ. అటువంటి కాంగ్రెస్ పార్టీ చేసిన పాపాలు చెరిపేస్తే చెరిగేవి కావు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ ద్రోహాలను ఎన్నటికీ మరిచిపోదు.ఇంద్రవెల్లి మారణహోమానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ, దాని ప్రభుత్వం మళ్లీ 43 ఏండ్ల తర్వాత అక్కడ సభ పెట్టడం, హంతకులే సంతాపసభ పెట్టినట్టుగా ఉన్నది. తెలంగాణ సాధించిన తర్వాతకేసీఆర్ గత పదేండ్లలో ఎలాంటి ఎన్‌కౌంటర్లు లేకుండా పాలించారు. 77 ఏండ్ల తెలంగాణ చరిత్రలో ఇలాంటి ఏకైక ముఖ్యమంత్రి ఆయనే అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఏజెన్సీ ప్రాంతంలో మంచినీటి వసతి కల్పించడం ద్వారా కాంగ్రెస్ పాలనలో నిత్యం మనం చూసే కలరా, మలేరియా మహమ్మారులను, మెరుగైన వైద్య సదుపాయంతో విషజ్వరాలను అరికట్టారు. దశాబ్దాలు కాంగ్రెస్ ప్రభుత్వాలు పక్కనబెట్టిన పోడుభూమి సమస్యను చాలావరకు పరిష్కరించి 4 లక్షల ఎకరాలకు పైగా ఆదివాసీలకు భూహక్కుల్ని కల్పించారు. సుమారు వంద సంవత్సరాల ఆదివాసీ సమస్యలకు పరిష్కారం చూపారు. 2014కు ముందు తెలంగాణ ప్రాంతంలో కారింది కన్నీటిధారలు. పారింది రక్తపుటేరులు. స్వరాష్ట్రంలో నేలను కృష్ణా, గోదావరి నీళ్లతో తడిపి బంగారు పంటలను పండించినం. పేదరికాన్ని తగ్గించి దేశానికే తెలంగాణను రోల్‌మోడల్ చేసినం.

# ఆర్థిక ఉపశమనమేదీ?



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ఎలాంటి కొత్తదనం లేకుండా పేలవంగా ఉన్నది. పూర్తిస్థాయి బడ్జెట్ కాదు, కనుక ప్రజలు దీనిపై పెద్దగా ఆశలేమీ పెట్టుకోలేదు. కాకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్నది కనుక ఏవైనా జనాకర్షక అంశాలు ఉంటాయేమో అనుకున్నారు. కానీ, ఎలాంటి ఉరుములు, మెరుపులు లేకుండానే చప్పగా సాగింది ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం. మౌలికరంగం మెరుగుదల, ద్రవ్యలోటు తగ్గింపుపైనే ఆమె ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. పెట్టుబడి వ్యయం లక్ష్యాన్ని 11 శాతం పెంచారు. ద్రవ్యలోటును 5.1 శాతానికి తగ్గిస్తామన్నారు. ఆదాయ పన్ను పరిమితి పెంపు గురించి ఒకప్పుడు బీజేపీ నేతలు ఊదరగొట్టేవారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పదేండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వెలువడిన ఈ చివరాఖరి బడ్జెట్‌లోనూ పన్ను పరిమితుల్లో గానీ, రాయితీల్లో గానీ ఎలాంటి వెసులుబాట్లు ప్రతిపాదించలేదు. ఇప్పటికే చేయాల్సినదంతా చేశాం.. ఇకపై చేయాల్సింది ఏమీ లేదనే ధోరణి ఆర్థికమంత్రి మాటల్లో వ్యక్తమైంది.

ఎన్నికల వేళ తాయిలాల జోలికి పోకుండా, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను పెంచుకోవడం ప్రభుత్వంలో పెరిగిన ఆత్మవిశ్వాసానికి ప్రతీక అంటున్నారు బీజేపీ అనుకూల ఆర్థిక, రాజకీయ పరిశీలకులు. ఇక రూ.5 లక్షల కోట్ల జీడీపీ లక్ష్యం ఓవైపు వాయిదా పడుతుండగానే, 2030 నాటికి రూ.7 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ సాధిస్తామంటూ ఆర్థికమంత్రి అరచేతిలో స్వర్గం చూపించే ప్రయత్నం చేశారు. ప్రజల తక్షణ సమస్యల కన్నా స్థూల ఆర్థికవృద్ధి మీదనే దృష్టి పెట్టడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది.గత పదేండ్లలో భారత ఆర్థిక వ్యవస్థ సకారాత్మక పరిణామానికి గురైందని, ఆశలు పెరిగాయని ఆర్థికమంత్రి గొప్పగా చెప్పుకొన్నారు. జీడీపీ పెరిగినా తలసరి ఆదాయం పెరగని వింతైన, విలోమ పరిస్థితిలో భారత్ ముందుకు సాగుతున్నది. ధనిక-పేద అంతరాలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ఆదాయాల తరుగుదల, ధరల పెరుగుదల మధ్యన నలిగిపోతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపశమనమూ బడ్జెట్‌లో లేకపోవడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు మచ్చుతునక. టూరిజం అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తామని చెప్తూ లక్షద్వీప్‌లో మౌలిక వసతుల అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం. అంతర్జాతీయ వివాదాలపై తెంపరితనపు స్పందనగా మారిన ఈ అంశం సున్నితమైన జీవావరణంతో ముడిపడి ఉన్నదనే విషయం విదితమే. పర్యాటక అభివృద్ధి పేరిట ప్రకృతి విధ్వంసం జరగకుండా చూడాలన్న పర్యావరణవేత్తల హెచ్చరికలపై తగు జాగ్రత్తలు తీసుకోవాల్సినఅవసరమున్నది.రైతులకు పెద్దపీట వేసినట్టు ఆర్థికమంత్రి చెప్పారు. కానీ, పలు కీలక అంశాల్లో రైతులకు నిరాశ కలిగించారు. పీఎం కిసాన్ యోజన కింద ఆర్థిక సాయాన్ని రూ.6 వేల నుంచి రూ.9 వేలకు, అలాగే పంటరుణాల లక్ష్యాన్ని పెంచుతారని ఆశించినప్పటికీ బడ్జెట్‌లో వీటికి చోటు దక్కలేదు. గత ఐదేండ్లలో రూ.లక్ష కోట్లకుపైగా వ్యవసాయ బడ్జెట్ నిధులను ప్రభుత్వం ఖర్చు చేయకుండా వెనక్కి తీసుకున్నదన్న విమర్శలు వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ రంగంపై ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రశ్నార్థకమవుతున్నది. రుణమాఫీకి అవకాశం ఉన్నప్పటికీ దాని జోలికి వెళ్లలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాల్సిన అవసరం ఇప్పుడు ఇదివరకటి కంటే ఎక్కువగా ఉన్నది. అందుకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కూడా ఉన్నప్పటికీ దానిని పట్టించుకోలేదు. ఇలా ప్రజల మీద భారం తగ్గించే అనేక అంశాలపై ఆర్థికమంత్రి శీతకన్ను వేయడంతో బడ్జెట్ అన్నివర్గాలకు అసంతృప్తినే మిగిల్చింది!

# బీసీలు పాలితులేనా? పాలకులయ్యేదెప్పుడు?

దేశంలో నేటికీ బీసీల భవితవ్యం కోసం జరగాల్సినంత కృషి జరగలేదు. రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లేసే యంత్రాలుగానే చూశాయి తప్ప, వాళ్ల జీవన ప్రమాణాలను పెంచేందుకు చేసిందేమీ లేదు. బీసీల అభ్యున్నతి అంటే ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్‌లు ప్రకటించి చేతులు దులిపేసుకోవటమేనని గత 8 దశాబ్దాలుగా మనం చూస్తూనే ఉన్నాం. దేశానికి స్వాతంత్ర్యం వస్తే బహుజన మహాజనావళికి ఏం చేస్తారో చెప్పాలని 150 ఏండ్ల కిందటే మహాత్మా జ్యోతిబా ఫూలే అడిగిన ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కానీ, బీసీలకు అన్ని రంగాల్లో రావాల్సిన ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం మాత్రం ఇంకా రాలేదు.బీసీలకు అన్ని రంగాల్లో దక్కాల్సిన వాటా దక్కలేదు. దేశంలో వలస భారతమంటే అది బీసీల కన్నీటి భారతమేనని చెప్పాలి. దేశంలో సగానికిపైగా ఉన్న బీసీల కులగణన ఇప్పటికీ జరగలేదు. కులగణన చేయాలన్న బీసీల డిమాండ్‌ను నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ మొదలుకొని నేటి ప్రధాని మోదీ వరకు అందరూ పక్కనపెట్టారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ చెప్తున్నారంటే కులగణన డిమాండ్‌ను ఇంతకాలం పాలకులు ఎంతలా తొక్కిపెట్టారో బీసీలకు బాగా అర్థం అయ్యింది. ఇంతకంటే దారుణం మరొకటి లేదు. బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాలకులదీ అదే రీతి.

బీసీల అభ్యున్నతికి పాటుపడకపోగా, బీసీ కులాలన్నీ ఐకమత్యంగా ఉండవని, ఎప్పటికీ కలవవని, బీసీలు సమీకృతం కాకుండా కొన్ని పాలకపక్షాలు విషప్రచారం చేస్తూ వచ్చాయి. దీన్ని తిప్పికొట్టి బీసీలంతా ఒక్కతాటిపై నిలిచి కులగణన కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించాలి. కులగణన చేసి చట్టసభల నుంచి స్థానిక సంస్థల దాకా బీసీల జనాభా దామాషా ప్రకారం సీట్లివ్వాలి. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో జమిలిగా ఉద్యమాలు జరగాలి. అది మహాత్మా జ్యోతిబా ఫూలే చూపిన అహింసామార్గంలో శాంతియుత మహోద్యమంగా మారాలి. ఈ మానవహక్కుల ఉద్యమానికి పౌరహక్కుల, మానవహక్కుల ఉద్యమకారులంతా తోడై వస్తారు. అధికార పార్టీలో ఉన్నవారి దగ్గర్నుంచి అన్ని పార్టీల్లో ఉన్న బీసీలంతా ఒక్కటి కావాలి. ఇప్పటిదాకా మనం అన్ని పార్టీల జెండాలను మోశాం.మన బలం, మన మద్దతు లేకుండా ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి, ఏ స్థానిక సంస్థల పదవైనా చేపట్టలేరు. బీసీలు లేకుండా దేశంలో ఏ ఉద్యమమైనా, ఏ పోరాటాలైనా ముందుకుసాగవు. ఇప్పటి దాకా అన్ని ఉద్యమాలకు, అన్ని రాజకీయ పార్టీలకు, అధికారంలో ఉన్న వారి దగ్గర్నుంచి అన్నలు ట్రిగ్గర్ నొక్కే వేళ్ల వరకు అన్నింటిలో మనమే ముందుండి, అన్ని పోరాటాలకు మన గొంతుకలనిచ్చి గర్జించాం. ఇప్పుడు మన కోసం, కులగణన కోసం, మనహక్కుల కోసం గొంతెత్తి భాస్వరాలమై భగ్గుమందాం.ఇప్పటిదాకా అందరికీ జైకొట్టినం. ఇకపై మన అస్తిత్వ సామాజిక ఉద్యమానికి జైకొట్టి కదులుదాం. సై కొట్టి సాగుదాం. ఎన్నెన్నో తిరుగుబాట్లకు పురుడుపోసిన మనం, మన కోసం, మనం తిరుగుబాటు జనజాతరలను చేద్దాం. మన ఉద్యమ వ్యూహరచనను మనమే రచించుకుందాం. కులగణన చేయకుండా పక్కనపెట్టిన కుట్ర రాజకీయాలను చేధించాలి. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహాన్ని నెలకొల్పాలి. బీసీల హక్కుల కోసం మనకు మనంగా సమీకృతమవుతున్న సందర్భంలో 'యునైటెడ్ ఫూలే ఫ్రంట్' అవిర్భావాన్ని ఆహ్వానిస్తున్నా.అనేక దశాబ్దాలుగా బీసీ హక్కుల కోసం ఉద్యమిస్తున్న అక్కలు, అన్నలు ఎందరెందరో ఉన్నారు. బీసీల జీవితాలు బాగుపడాలని బహుజన తాత్త్వికతతో నిలబడ్డ యోధులు, పోరాడి అసువులుబాసిన వాళ్లు, బీసీల హక్కుల కోసమే తపిస్తూ జీవితాలను అంకితం చేసి పనిచేస్తున్న వాళ్లెందరో ఉన్నారు. వాళ్లందరికీ పాదాభివందనాలు. బీసీలుగా మనందరం కలిసి కులగణన కోసం కలబడే సమయం ఆసన్నమైంది. మనల్ని విడదీయాలని కుట్రలు చేసే శక్తుల్ని ఒక కంట కనిపెడుతూ సామూహిక స్వరంగా ముందుకు సాగాలి. రాష్ట్రంలో ఎవరికి వాళ్లుగా ఉన్న మన బీసీ సంఘాలన్నీ ఒక్కటై నిలిస్తే మనకంటే శక్తిమంతమైన సంఘం మరొకటి ఉండదు. పోలీసుల దగ్గర్నుంచి ఐటీ సెక్టార్ వరకు, రాష్ట్ర సచివాలయం దగ్గర్నుంచి స్థానిక సంస్థల వరకు, పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల దగ్గర్నుంచి సింగరేణి బొగ్గును మండించే గని కార్మికుల వరకు పనిచేసే శక్తులలో సగానికి పైగా బీసీలేనని మరువకండి. సంపద పంచే చేతులు మనవే. వాటిని పొందాల్సింది మనమే.రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బీసీలు, బీసీ జనగణన గురించి రాజకీయ పార్టీలు గొంతెత్తి మాట్లాడతాయి. కానీ, అమలులో వాటికి చిత్తశుద్ధి ఎంత ఉందో చూడాలి. అదేందో గానీ, ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకువస్తారు. మ్యానిఫెస్టోల్లో గాంభీర్యంగా బీసీలకు వరాలు ప్రకటిస్తారు. బీసీలపై డిక్లరేషన్‌లు తెస్తారు. అది కామారెడ్డి, నాగపూర్ కాంగ్రెస్ డిక్లరేషన్ కావచ్చు, 2019 బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టో కావచ్చు. కాకా కాలేల్కర్ కమిషన్ వేసి ఆ నివేదికను బుట్టదాఖలు చేసిన నెహ్రూ దగ్గర్నుంచి నేటి ప్రధాని నరేంద్రమోదీ వరకు బీసీ జనగణన కోసం చేసిందేమీ లేదు.బీసీల మొగ్గు ఎటువైపు ఉంటే అటువైపే ఎన్నికల్లో విజయం ఉంటుంది. ఈ లెక్కలు రాజకీయ పార్టీలకు బాగా తెలుసు. అందుకే, ఎన్నికల ముందు బీసీల అభ్యున్నతే తమ ధ్యేయమని ఊదరగొడతాయి. బీహార్‌లో నితీశ్ ప్రభుత్వం ఉదంతమే దీనికి ఉదాహరణ. నితీశ్ సర్కార్ జనగణన చేస్తే.. కొంతమంది కోర్టులను ఆశ్రయించి దాన్ని అమలవకుండా అడ్డుతగిలారు. దీంతో 'మేం బీసీ జనగణన చేశాం. కానీ, ఆ విషయం కోర్టుల పరిధిలో ఉన్నది. తీర్పు వచ్చాక పరిశీలిద్దాం' అని నితీశ్‌కుమార్ తప్పించుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రమే బీసీ జనగణనకు సిద్ధం కావాలి.బీసీల హక్కుల కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఆర్.కృష్ణయ్య, ప్రొ.తిరుమలి, ప్రొ.సింహాద్రి, ప్రొ.మురళీమనోహర్ జోషి, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు చేస్తున్న ఉద్యమాలు, విజ్ఞప్తులను ప్రభుత్వాలు వింటున్నట్టు నటిస్తాయి కాని వాళ్ల ప్రశ్నలకు సమాధానాలు వెతకరు. బీసీల హక్కులు ఎందుకో ఈ దేశంలో ప్రగతిశీలవాదులకు మానవహక్కుల్లా, పౌరహక్కుల్లా కనిపించవు.బీసీల జనగణన జరిగితే దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. పార్లమెంట్, అసెంబ్లీల నుంచి స్థానిక సంస్థల వరకు అన్నింటిలో సగానికిపైగా బీసీలే ఉంటారు. అలా జరగకూడదనే నామినేటెడ్ పదవులను ఎరగా వేసి పబ్బం గడుపుకొంటున్నాయి. బీసీల కులగణన చేస్తామని, జనాభా ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

# సర్పంచికి సన్మానం



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్ లతాకుల సుమతిని ఈరోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న మండల పరిషదత్ కో ఆప్షన్ మెంబెర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ కారోబార్ ఉప్పలయ్య గ్రామ స్థాయి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి కేసీఆర్ ఎనలేని కృషి...

**ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు...**

**మర్మాముల గ్రామం అద్భుతమైన మెజారిటీ ఇచ్చారు...**

**5సంవత్సరాలు వరకు పైసా ఖర్చు లేకుండా వైద్యం చెపిస్తా..**

**-నాకు వచ్చే జీతం పేదోడికి అందచేస్తా..**

**-మీ కష్టాల్లో నేను తోడుగా ఉంటా..**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గత ప్రభుత్వంలో దళితుల అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి ఎనలేనిదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ నియోజకవర్గం మద్దూర్ మండలం మర్మాముల గ్రామంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం విగ్రహానికి ఎమ్మెల్యే మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పూలదండలు వేసి నివాళులు ర్పించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు..

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి:

-ఈ గ్రామం నాకు అద్భుతమైన మెజారిటీ ఇచ్చారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్న..

-దేశంలోని అతి పేదవారు ఎవరంటే కేవలం దళితులు మాత్రమే అని చెప్తారు..

-ప్రభుత్వం లేదు కాబట్టి కొన్ని చేయగలుగుతాం..కాని అన్ని ఒక్కోక్కటిగా నెరవేరుస్తా..-ఎన్నికల హామీ మేరకు నియోజకవర్గ ప్రజలకు నీలిమ హాస్పిటల్ లో 5సంవత్సరాలు వరకు పైసా ఖర్చు లేకుండా చెపిస్తా..నాకు వచ్చే జీతం కేవలం పేదప్రజలకు అందచేస్తా..-అర్హులలైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేవరకు పోరాటం చేస్తాను..-మీ కష్టాల్లో నేను తోడుగా ఉంటా..-ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల బాబా సాహెబ్ అంబేడ్కర్ మహా విగ్ర హాన్ని..గత ప్రభుత్వంలో ఆయన జయంతి రోజున కేసీఆర్ ఆవిష్కరించడం యావత్ దేశానికే గర్వకారణం..-దేశంలోనే మరెక్కడా లేనివిధంగా, రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంగా నామకరణం చేసి, ఆయన్ను సమున్నతంగా గౌరవించుకున్నామన్నామని గుర్తు చేశారు..-దళితుల అభ్యున్నతికి అనేక పథకాలు గత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా వారి కోసం ప్రత్యేకంగా తెచ్చిన తెలంగాణ దళితబంధు దేశ చరిత్రలోనే విప్లవాత్మక పథకంగా మారింది..-గత ప్రభుత్వంలో కెసిఆర్ గారు దళితుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు..

# ఉర్సు దర్గాను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కరీమాబాద్ లోని ఉర్సు దర్గా ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఉర్సు దర్గాను సందర్శించారు. నేటి నుండి మూడు రోజులు పాటు నిర్వహించే దర్గా ఉత్సవాల సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులకు, ఉర్సు ఉత్సవ నిర్వాహకులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్ ఏసిపి బోనాల కిషన్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ సురేష్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న,ఉర్సు దర్గా ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఖమ్మం ఎంపి టిక్కెట్ కి వివిసి గ్రూప్ సంస్థల ఎండీ రాజేంద్ర ప్రసాద్ దరఖాస్తు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంట్ బరిలో పోటీకి దిగేందుకు వివిసి గ్రూప్ సంస్థల ఎండీ వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆసక్తి చూపుతున్నారు ఈ మేరకు కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ఆయన హైదరాబాద్ గాంధీభవన్ లో దరఖాస్తు చేశారు.క్షేత్ర స్థాయిలో అందరికి అందుబాటులో ఉండే వ్యక్తిగా రాజేంద్రప్రసాద్ కు పేరుంది. కాగా ఖమ్మం నుంచి తాను పోటీ చేస్తానని రాజేంద్రప్రసాద్ చెప్పారు.ఇప్పటికే ఎన్నో సేవ కార్యక్రమాల ద్వారా రాజేంద్రప్రసాద్ సేవలందిస్తున్నారు.

# సాగర్ నీటి విడుదలకై రేవంత్ కు వినతి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కలిసి మిర్యాలగూడ నియోజకవర్గ తాగు, సాగు నీటి సమస్య, సాగర్ ఎడమ కాల్వ నీటివిడుదలపై చర్చించారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జారీ చేసిన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా చెరువులు, కుంటలు నింపుకునెందుకు నీటిని విడుదల చేయాలని సిఎంకు వినతి పత్రం అందజేశారు.

# బాలుడి చికిత్సకు బీఆర్ఎస్ అండ

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఇంటికి వెళ్లి ఆర్థికసాయం అందజేత**

**కృతజ్ఞతలు చెప్పిన తల్లిదండ్రులు**

**ఘట్కేసర్, అక్షిత ప్రతినిధి :**

ఘట్కేసర్ మండలం మైసమ్మ గుట్ట బస్తీకి చెందిన కే. శేషు కుమారుడు ప్రదీప్ మూగ, చెవుడు సమస్యతో బాధపడుతున్నాడు. పుట్టుకతోనే ఈ సమస్య ఉన్న ప్రదీప్ చికిత్స కోసం బాలుని తల్లిదండ్రులు ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. తమ బిడ్డకు ఉన్న సమస్య పరిష్కారం కోసం అనేక ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. ఆర్థిక కష్టాలపాలైనా ఇందుకు సంబంధించిన ఆపరేషన్ కూడా ఆ తల్లిదండ్రులు చేయించారు.. కానీ దురదృష్టవశాత్తు ఆపరేషన్ సక్సెస్ కాకపోవడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది.మరోసారి చికిత్స కోసం ఆస్పత్రిలో సంప్రదిస్తే ఆపరేషన్ కోసం ఏడు లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో ప్రదీప్ కుటుంబం అవేదనకు గురయ్యింది. ఈ విషయం తెలుసుకున్న అప్పటి మంత్రి మల్లారెడ్డి చొరవ తీసుకుని అపరేషన్ కు అవసరం అయిన 6 లక్షల సహాయాన్ని ఈఎస్ఐ ద్వారా సాయం చేశారు. అయితే రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి మిగిలిన లక్ష రూపాయలు కూడా జమ చేయడం కష్టంగా మారింది. సమస్యను తెలుసుకున్న బీఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్ ఆంజనేయులు విషయాన్ని కేటిఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో నేడు మేడ్చల్ నియోజకవర్గం కృతజ్ఞతా సభలో పాల్గొన్న కేటీఆర్ సభ ముగిసిన తరువాత మల్లారెడ్డితో కలిసి ఘట్కేసర్ మండలం మైసమ్మ గుట్ట బస్తీలోని ప్రదీప్ ఇంటికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. తాను అండగా ఉంటానని ఆ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. తమ కుమారుడి ఆపరేషన్ కు సాయం చేసిన కేటీఆర్, మల్లారెడ్డికి ఎప్పుడూ ఋణపడి ఉంటామని ప్రదీప్ కుటుంబ సభ్యులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఘనంగా ' గుత్తా ' పుట్టినరోజు వేడుకలు

**మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో**

**అంబరాన్నంటేలా నిర్వహణ**

**శాసనమండలి చైర్మన్ బర్త్ డే సంబురాల్లో**

**పాల్గొన్న భాస్కర్ రావు**











**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబరాన్నంటేలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి బీఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు తినిపించారు. వైదేహి టౌన్షిప్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రియతమ నేత గుత్తా సుఖేందర్ రెడ్డి నిండు నూరేండ్లు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు బాసటగా నిలవాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు.కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసీ లలితా హాతీరాం నాయక్, బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గౌరు శ్రీనివాస్, రామకోటి, కొండలు, వినోద్, లావూరి శ్రీనివాస్, లింగ,సాయన్న,ఏడుకొండలు,సైదు నాయక్,తిరంశెట్టి కోటేశ్వర రావు, స్వామి,వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి స్పెషల్ ఆఫీసర్ గా జానయ్య

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**




గ్రామపంచాయతీ ఇంచార్జిగా ఎంపీడీవో జానయ్య బాధ్యతల స్వీకరించారు. శుక్రవారం వేములపల్లి గ్రామపంచాయతీ ఇన్చార్జిగా ఎంపీడీవో జానయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో గ్రామపంచాయతీలకు సర్పంచుల పదవీకాలం ముగియడంతో గెజిటెడ్ అధికారులను ఇంచార్జ్ గా నియమించడంతో వేములపల్లి గ్రామపంచాయతీని తనకు అప్పజెప్పడంతో తను అధికారాలు స్వీకరించడం జరిగిందని, నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ వేములపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## రామ్‌చరణ్ సినిమా కోసం టాలెంట్ హంట్



'ఆర్‌ఆర్‌ఆర్'తో గ్లోబల్‌స్టార్‌గా అవతరించారు రామ్‌చరణ్. 'ఉప్పెన'తో బ్లాక్‌బాస్టర్ డైరెక్టర్‌గా కితాబులందుకున్నారు బుచ్చిబాబు సాన. వీరిద్దరి కలయికలో సినిమా అనగానే షూటింగ్ మొదలుకాకుండానే అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఉత్తరాంధ్రలో జరిగే క్రీడా నేపథ్య కథ అని తెలిసినప్పట్నుంచీ సగటు ప్రేక్షకుడికి ఈ సినిమాపై ఆసక్తి రెట్టింపు అయ్యింది. 'ఆర్‌సీ 16'అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో నిర్మించనున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని బుచ్చిబాబు సిద్ధం చేశారని యూనిట్ సభ్యులు తెలిపారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది. ఉత్తరాంధ్ర ప్రాంత కథ కావడంతో, ఆ ప్రాంతానికి చెందిన ఔత్సాహిక నటీనటుల అవసరం ఈ సినిమాకు ఉంది. అందుకే.. ఉత్తరాంధ్ర భాష అనర్గళంగా మాట్లాడగల నటీనటులకోసం 'ఆర్‌సీ16' టీమ్ టాలెంట్ హంట్ నిర్వహించనుంది. ఈ నెలలోనే టాలెంట్ హంట్ నిర్వహిస్తామని, విజయనగరం, సాలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల్లో 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఆడిషన్స్ నిర్వహిస్తామని చిత్రబృందం తెలిపింది. ఏఆర్ రెహమాన్ స్వరాలందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు త్వరలో తెలియజేస్తారు.

## విశ్వంభర కోసం కసరత్తులు

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ 'విశ్వంభర' చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన కాన్సెప్ట్ వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. త్వరలో ఈ సినిమా షూటింగ్‌లో చిరంజీవి జాయిన్ కాబోతున్నారు. ఈ సినిమా సన్నద్ధతలో భాగంగా జిమ్‌లో చెమటోడుస్తూ సోషల్‌మీడియాలో చిరంజీవి పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. సినిమా పట్ల ఆయన కమిట్‌మెంట్‌కు నిదర్శనమిదని అభిమానులు పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. 'గెట్టింగ్ రెడీ ఫర్ విశ్వంభర' అంటూ ఈ వీడియోకు క్యాప్షన్‌ను జోడించారు చిరంజీవి.



## ఎవరూ టచ్ చేయని పాయింట్

బిగ్‌బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం గురువారం ప్రారంభమైంది. మాల్యాద్రి రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మహేంద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్‌నివ్వగా, ఏ.ఎం.రత్నం కెమెరా స్విఛాన్ చేశారు. భారతీయ సినిమాలో ఎవరూ టచ్ చేయని వినూత్నమైన పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని దర్శకుడు తెలిపారు. రాజా రవీంద్ర, రూపాలక్ష్మి, వినోద్‌కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: బాల సరస్వతి, సంగీతం: దాస్ కడియాల, మాటలు: మరుధూరి రాజా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మల్యాద్రి రెడ్డి.



## వాళ్ల కోసమే మాట్లాడాను

గత ఏడాది పలువురు అగ్ర కథానాయికలు డీప్‌ఫేక్ వీడియోల బారిన పడటం చర్చనీయాంశంగా మారింది. సాంకేతికతను ఉపయోగించి తారలను అభ్యంతరకరంగా చూపించడం ఇండస్ట్రీని కలవరపెట్టింది. రష్మిక మందన్న, ప్రియాంక చోప్రా, అలియాభట్‌లను లక్ష్యంగా చేసుకొని సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియోలను రూపొందించిన నిందితున్ని పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. ఈ విషయపై గత కొద్దిరోజులుగా తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న రష్మిక మందన్న తాజాగా మరోసారి స్పందించింది. తొలుత ఈ డీప్‌ఫేక్ వీడియోల గురించి స్పందించాలా? వొద్దా అనే సందిగ్ధంలో ఉన్నానని, మహిళల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుకొచ్చానని చెప్పింది. 'ఇదే సంఘటన నా కాలేజీ రోజుల్లో జరిగితే బయటకు చెప్పడానికి భయపడేదాన్ని. ఎందుకంటే ఇలాంటి విషయాలపై మాట్లాడితే సమాజం ఎలా స్వీకరిస్తుందోనని భయం. నా సోషల్‌మీడియా ఖాతాల్లో 41 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఆ వీడియో గురించి మాట్లాడితే వారంతా రకరకాలుగా రియాక్ట్ అవుతారని భయపడ్డాను. కానీ ఎవరేమనుకున్నా అమ్మాయిల్లో ధైర్యం నింపాలనే లక్ష్యంతో స్పందించాను. ఇలాంటి వీడియోలు మహిళల భావోద్వేగాలను ప్రభావితం చేస్తాయి. మానసిక వేదనకు గురిచేస్తాయి' అని రష్మిక మందన్న చెప్పింది.





మెరిసే డ్రెస్‌లో హొయలు పోయిన స్రవంతి చొక్కారపు..

## ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్ హాల్‌లు ఉపయోగపడాలి

జీ.పీ.ఆర్. పంక్షన్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రజల యొక్క, అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హాల్ లు అందుబాటులో ఉండి ఉపయోగపడాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం రాయగిరి శివారులోని జీ పీ ఆర్ గార్డెన్ (పంక్షన్ హాల్)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పంక్షన్ హాల్ లు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చిన్నా , పెద్ద శుభకార్యాలు పంక్షన్ హాల్ లోనే జరుపుతున్నారని ఆయన అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పంక్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో భువనగిరి ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస లక్ష్మారెడ్డి , చిక్కుల వెంకటేష్, ఎడ్ల శ్రీను, కోట పెద్ద స్వామి, నుచ్చు నాగయ్య , ఆత్మకూరు మాజీ సర్పంచ్ నగేష్, మాజీ ఉపసర్పంచ్ నవ్య జీ పీ ఆర్ పంక్షన్ హాల్ యాజమాన్యం సి.ఎచ్.తిరుమల్ రెడ్డి, సంగారెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎన్ .ఎస్ .రెడ్డి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, నరేందర్, గడ్డమీది మల్లేష్, బోయిని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాయపర్తి ఎంపీపీ జీనుమిరెడ్డి ఎంపీడీవో కిషన్ ల ఆధ్వర్యంలో మండలంలోని 39 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వివిధ గ్రామాల సర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ఎంపీడీఓ కిషన్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీవో రామ్మోహన్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్ చందర్ వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు హామీ ఇచ్చారు..-వెంటనే బస్ షెల్టర్ నిర్మించారు..

### దాదాపు 10మందికి ఉచిత వైద్యం అందించారు

### ఎమ్మెల్యే పల్లాకి పెంబర్తి గ్రామస్తుల కృతజ్ఞతలు..

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పెంబర్తి గ్రామస్తులకు బస్ షెల్టర్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు..అదే విధంగా ఎమ్మెల్యే పల్లా తన సొంత ఆస్పత్రిలో పెంబర్తి గ్రామస్తులకు ఉచితంగా చికిత్స అందించారు..ఇందులో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో మార్కెట్ చైర్ పర్సన్ బల్దే విజయ సిద్దులు, స్థానిక గ్రామ నాయకులు నేతలతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.



# జనగామ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం...

### -బారాబర్ నిధులు తీసుకవస్తా..
### -ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తా..
### -చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రులకు తెలిపా..
### -నాగిరెడ్డి పల్లిలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాలు ప్రారంభం
### జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి









**బచ్చన్న పేట/ జనగామ/ అక్షిత, ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం..ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తా..చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రులకు వివరించానని జనగామ ఎమ్మెల్యేడాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు..శుక్రవారం జనగామ నియోజకవర్గం బచ్చన్న పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు..ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ముందుగా బాల వికాస వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. అదే విధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే పల్లా ఓపెన్ జిమ్ సామాగ్రాన్ని అందచేశారు..అందులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి :**

-ఎన్నికల్లో బచ్చన్న పేట మండలంలోని మూడు గ్రామాలు కన్నె, పోచన్నపేట,నాగిరెడ్డి పల్లిలకు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చాను..ఆ హామీ మేరకు అందచేయడం జరిగింది..-ఎంపీటీసీ చల్లా సక్కుబాయి తనయుడు చల్లాశ్రీనివాస్ రెడ్డి దాదాపు 30లక్షల విలువైన కెపాసిటర్లను రైతులకు అందచేయడం సంతోషకరమన్నారు..

చిరస్థాయిలో మీ పాలకవర్గం నిలిచిపోతుంది..

మిగిలిన పనులు ఏమున్నా తప్పకుండా పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతా..

మల్లన్న సాగర్ నుంచి తపస్ పల్లి వరకు పనులు జరుగుతూనే ఉన్నాయి.

గతేడాది జనగాంలో 249 చెరువులకు గాను 157 చెరువులు నింపి రైతులకు సంవృద్ధిగా సాగునీరు అందించడం జరిగింది. కానీ ఈ సంవత్సరం 249 చెరువులకు గాను కేవలం 5చెరువులను మాత్రమే ఈ ప్రభుత్వం నింపిందని ఇటీవల హన్మకొండ లో జరిగిన సమావేశంలో మంత్రులకు వివరించాను..వెంటనే చెరువులు నింపి ఆయకట్టు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నట్లు తెలిపడం జరిగింది..

నాకు నాగిరెడ్డి పల్లి నుంచి మంచి మెజారిటీ ఇచ్చారు.. మీకు నా పాదాభివందనాలు తెలియచేస్తున్న.

ఎమ్మెల్యే గా మీరు నన్ను ఆశీర్వాదించారు. నియోజకవర్గానికి పనిచేయాల్సిన బాధ్యత నాకు ఉంటుంది.

ప్రభుత్వంకు ఏ అభివృద్ధి పనులు ఖచ్చితంగా బారాబార్ అడుగుదాం..ముందు రెక్వెస్ట్ చేస్తాం..వినకపోతే పోరాటం చేస్తాం.

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 5సంవత్సరాలు

పేద ప్రజలకు మాత్రమే నా జీతం ఇస్తాను.జనగామ నియోజకవర్గ ప్రజలకు నీలిమ హాస్పిటల్ లో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నా.

యువత ఎక్కడ అవకాశాలు వచ్చినా అంది పుచ్చుకోవాలి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇచ్చేది కాదు. యువత విజయం సాధించేలా ప్రిపేర్ కావాలి.

ప్రతి రోజు వ్యాయాయం చేస్తేనే ఆరోగ్యంగా ఉంటాం.

ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

రాత్రిపూట దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం అన్నారు. అదేవిధంగా సీసీ కెమెరాలు నేరాల నీయంత్రకు తోడ్పాటు అవుతుంది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బి.నాగజ్యోతి, జనగామ జిల్లా మాజీ రైతు బంధు చైర్మన్ రమణారెడ్డి, మండల మాజీ రైతుబంధు చైర్మన్ చల్లా శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ తాసిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

రైతులకు ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా కెపాసిటర్లు అందచేత: నాగిరెడ్డి పల్లి గ్రామంలో దాత చల్లా శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రైతులకు రూ.15లక్షల విలువైన 2600కేపాసిటర్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని రైతులకు కెపాసిటర్లను అందచేశారు. ఈ కార్యక్రమానికి ట్రాన్స్కో ఎస్సీ, డిఈ, ఏడి, గ్యఏఈ, ట్రాన్స్కో సిబ్బంది, రైతులు ఉన్నారు. వీరందరికీ చల్లా శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కుక్కడం కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్ డిమాండ్

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాడుగుల పల్లి మండలంలో జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ కుక్కడం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేరిన విద్యార్థినీలకు పాఠశాలలో అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు.వీద్యార్థినిలకు నాసిరకం మైన భోజనం పెడుతు న్నా ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కనీసం విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెను ప్రకారం భోజనం అందించకుండా విద్యార్థులనూ ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారి జి సి డి ఓ కనీసం ఏమాత్రం పట్టించుకోకుండా దుర్మార్గమైన ఆలోచనలతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు తక్షణమే ఎస్ ఓ పై సమగ్ర విచారణ జరిపించాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి డిఇఓ వీరిపై విచారణ కమిటీ వేసి పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఈ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. రుచికరమైన భోజనం అందకపోవడంతో విద్యార్థులు అనేకమంది అనారోగ్య పాలవుతున్నారు. విద్యార్థులు ఏమాత్రం సిక్ అయిన వెంటనే తల్లిదండ్రులకి సమాచారం అందించడంలో ఎస్ఓ గారు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఏ విద్యార్థి సంఘాలు వచ్చిన అన్ని పెడుతున్నామని చెప్పాలని వారిని మానసికంగా భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ ఓ పై చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంపత్, కార్తీక్ తరుణ్ పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి కోరుతున్న మహిళలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

స్వాతంత్రం వచ్చిన కానుంచి మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది ప్రజలు అభివృద్ధి కోసం చూస్తున్నారని నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిర అన్నారు. మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుతో బెల్ట్ షాపులు బందు చేసిన గ్రామ పంచాయతీలకు 5 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి ఖర్చు పెడతానని మాట ఇచ్చారు. రాజన్న మాటకు మునుగోడు నియోజకవర్గం లో బెల్ట్ షాపులు బందు చేయడం మహిళలు సంతోషిస్తున్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన సంపాదన వివిధ కుటుంబాలకు చెందిన వారు బెల్ట్ షాపులకు ఖర్చు పెట్టడం ద్వారా ఆర్థికంగా ఎంతో చితికి పోతున్నారు. రాజన్న మాటతో బెల్ట్ షాపులు బందు అయినా సందర్భంగా స్వచ్ఛందంగా మా మహిళా సంఘాలు రాజన్నకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, చండూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు రుక్మిణి, బిరుదొజు యాదమ్మ, భవాని, వసుంధర, కావేరి,శయెద, వెంకటమ్మ, గీత, సౌందర్య, సంతోష, నరసమ్మ, బుచ్చపమ్మ, దీప, వసుమతి, శోభ,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ మీటర్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి

### విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు మీటర్ కు మీ ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని మిర్యాలగూడ విద్యుత్ శాఖ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు బిల్లు ఎప్పటికి అప్పుడు మెసేజ్ వస్తుందన్నారు. ఎప్పుడేనా విద్యుత్ సమస్య వచ్చినట్లయితే, విద్యుత్ కోత తదితర సమాచారం వినియోగదారులు ఫోన్ నెంబర్ విద్యుత్ మీటర్ కు లింక్ చేసుకున్నట్లయితే వెంటనే సమాచారం ఫోనుకు మెసేజ్ ద్వారాతెలియజేస్తామన్నారు. ఏదైనా సమయంలో విద్యుత్ అంతరాయం వల్ల కోత విధించినట్లయితే వెంటనే ఏ సమయం వరకు విద్యుత్ కోత ఉంటుందన్న సమాచారాన్ని ముందస్తుగా తెలియజేస్తారన్నారు. విద్యుత్తు బిల్లు, చెల్లించవలసిన గడువు తేదీ, చెల్లించిన వెంటనే ఫోన్ కు మెసేజ్ వస్తుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా ఫోన్ నెంబర్ విద్యుత్ మీటర్కు లింకు చేయించుకోవాలని డిఈఈ వెంకటేశ్వర్లు కోరారు. లింకు గురించి తెలియని పక్షంలో విద్యుత్ ఉద్యోగులు మీటర్ రీడింగ్ తీయటానికి వినియోగదారుల ఇంటి వద్దకు వచ్చిన విద్యుత్ సిబ్బందికి కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ మీ పేరు, మీ సెల్ ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయాలన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేద్దాం..



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 3 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


## పంచాయతీలకు ఇక స్పెషల్ ఆఫీసర్స్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని 46గ్రామపంచాయతీల సర్పంచుల పదవీ కాలం శుక్రవారం ముగియ నుండటంతో వారి స్థానంలో 16 మంది గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్స్ గా జిల్లా కలెక్టర్ నియమించినట్లు స్థానిక ఎంపిడిఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి విలేఖరులకు తెలిపారు. ఆలగడప, సుబ్బారెడ్డిగూడెంలకు ఆర్డబ్లుఎస్ డిఇఇ పి. సంపత్ కుమార్, అవంతిపుర బాదలపురంలకు ఆర్డబ్లు ఎస్ ఎఇఇ మౌనిక, రాయిని పాలెం, ముల్కలకాల్వ,...మిగతా 2లో

## పిడిఎస్ బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు



**అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జె.శ్రీనివాస్**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యం బహిరంగ మార్కెట్ లో విక్రయించిన, ఎవరైనా కొన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ డి. టి.లు,గోదాం ఇంఛార్జి లు,చౌక ధర దుకాణాల డీలర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపు ముందు ప్రభుత్వ చౌక ధర ల దుకాణం బోర్డ్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు డీలరు సమయ పాలన పాటించాలని, రేషన్ షాపును తెరిచి వుంచి రేషన్ బియ్యం సకాలములో రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ షాపు డీలర్ లు అందరూ అథరైజేషన్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంఛార్జి లుప్రతి నెల 10 వ తేదీ లోగా రేషన్ బియ్యం రేషన్ షాపులకు చేరుకునేలా చూడాలని ఆయన ఆదేశించారు.జిల్లాలో మొత్తం13,93,630 యూనిట్ లు చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 9,68,698 (69.51 ) పూర్తి చేసినట్లు, ఇంకా 4,24,932. చేయాల్సి ఉందని, ప్రతి డీలర్ కి వేలిముద్రలు తీసుకోని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.



## బచ్చన్నపేట పెద్దనాచర్లలో ఉపాధి హామీ, నర్సరీ పనుల పరిశీలన...

వార్త 8లో



## ప్రజల సమస్యలను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

వార్త 8లో

## పట్టణంలోని పలు షాపులలో పోలీసుల తనిఖీలు

**చేర్యాల,ఫిబ్రవరి 02 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో ఇటీవల గంజాయి చాక్లెట్ల విక్రయాలు బయటపడడంతో, ఒక్కసారిగా చేర్యాల పోలీసులు తనిఖీలను నిర్వహించారు. చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ ఐ దామోదర్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం రాత్రి పట్టణంలోని పాన్ షాపులతోపాటు, కిరాణా షాపుల్లో కూడా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజాయి మాదకద్రవ్యాల వల్ల యువత చెడిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం నిషేధించిన మాదకద్రవ్యాలను ఎవరైనా విక్రయించినా కొలుగోలు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలను అభినందించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అభినందించారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు డి. శ్రీవల్లి జి.గాయత్రి దక్షిణ భారత స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకొని జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో నిలచిన సందర్భంగా వారిని కలెక్టర్ ప్రతిభతో రాణించాలని తెలిపారు.





## అక్షిత క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

వార్త 8లో

# కార్మికుల సమ్మె బందును జయప్రదం చేయాలి

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, అక్షత న్యూస్:**



మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆశ వర్కర్లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శుభశ్రీ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశ వ్యాపిత సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదు భారత వెలిగిపోతుంది అచ్చాదీన్ ఆయేగా విశ్వగురు ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది. శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయి ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111 వ స్థానంలో ఉంది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించి పార్లమెంట్లో గిట్టుబాటు ధర చట్టం చేయాలని కల్తీ లేని ఎరువులు ప్రభుత్వమే నేరుగా సప్లై చేయాలని వామపక్షాలు పార్లమెంట్లో ఉన్నప్పుడు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తే ఆ చట్టాన్ని నీరుగార్చి ఆ చట్టాన్ని ఎత్తివేయాలని చూస్తూ ఉంది గ్రామీణ ప్రాంతంలో కూలి మీదనే ఆధారపడ్డ లక్షల కుటుంబాలు ఉన్నాయి ఇప్పటికైనా రోజు కూలి 600 వందలు ఇవ్వాలని ఉపాధి చట్టంలో ఉన్న 100 రోజుల పనిని 200 రోజులకు పెంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రాథోడ్ కవిత, ఉపాధ్యక్షురాలు ఏదుళ్ళ కవిత, కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత, విజయలక్ష్మి, శోభా, తదితరులు పాల్గొన్నారు.

# 15 లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా అందించిన చల్లా శ్రీనివాసరెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



కెపాసిటర్లు రైతులకు ఉచితంగా అందించడం సంతోషించవలసిన విషయమని సామాజికవేత్త చల్ల శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి అభినందించారు. ాజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ము, సీసీ కెమెరాల ఓపెనింగ్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపాసిటర్ల పంపిణీ ని ప్రారంభించారు. బాండి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు, జనగామ జిల్లా రారైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి15 లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా అందించి రైతుల పట్ల తనకున్న దృక్పథాని చాటుకున్నారు. గతంలో 15 లక్షల విలువగల కెపాసిటర్ ఇప్పుడు 15 లక్షల విలువగల కెపాసిటర్లు రైతులకు ఉచితంగా 30 లక్షల విలువగల కెపాసిటర్లు అందించారు. నాగిరెడ్డిపల్లి 350 ,పడమటి కేశవపూర్ 530, లింగంపల్లి 350 మున్నాన్పల్లి 300 ,సాల్వాపూర్ 300 ,చిన్నరామచర్ల 100,కేసిరెడ్డిపల్లి 200 ,కొడవటూర్ 400, కట్కూర్ 400,2930 కెపాసిటర్లను గ్రామాలకు రైతులకు విద్యుత్ అధికారుల చేత అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, కెపాసిటర్ల బిగించడం వల్ల మోటార్లు కాలిపోకుండ చాలా కాలం పని చేస్తాయి. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండ జీవితకాలం పెరుగుతుంది. మంచి ఓల్టేజి వస్తుంది. మోటర్లు తక్కువ కరెంటు తీసుకుంటుంది. కేబుల్ జీవిత కాలం పెరుగుతుంది. ఓల్టేజి బాగుండుటచే మోటర్లు నీరు ఎక్కువగా తీసుకుంటుంది. స్టార్టర్ జీవిత కాలం పెరుగుతుంది. సర్వీస్ వైర్ జీవిత కాలం పెరుగుతుంది. రైతులకు కరెంటు సంబందించిన పెట్టుబడులు తగ్గుతాయి, నిరంతరం విధ్యుత్కు దోహదపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో ఎస్సీ వేణుమాధవ్, ట్రాన్స్కో డి ఈ ఎల్ ఎన్ రెడ్డి , ఏ డి ఈ వేణుగోపాల్, పడమటి కేశవాపూర్ ఏఈ నర్సిరెడ్డి, ట్రాన్స్కో సిబ్బంది తో ఈ కెపాసిటర్లను రైతుల బావుల వద్ద అమర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచులు భవాని శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఎస్ ఎస్ సి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

## -జిల్లా విద్యాఅదికారి శ్రీనివాస్ రెడ్డి

**చేర్యాల,ఫిబ్రవరి 2 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ముత్యాల మోడల్ స్కూల్ లో చేర్యాల, మద్దూరు,దూల్మిట్ట మండలాలను కలిపి సబ్ డివిజనల్ లెవెల్ ఏజీ స్కూల్ హెచ్ఎం రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ..ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నతి ప్రోగ్రాం లను ప్రతి పాఠశాలలో 100% నిర్వహించాలని, టీచర్ ట్రాకర్ అప్డేట్ చేయాలని మరియు ప్రతి పాఠశాలలో ఎఫ్. ఆర్. ఎస్ (ఫేస్ రికగ్నైజ్ సిస్టం )విద్యార్థుల హాజరును ప్రతిరోజు యాప్ లో తీసుకోవాల్సిందిగా తెలిపారు. 15 రోజులకు ఒకసారి సమావేశాన్ని ఏర్పరచుకొని సిద్దిపేట జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సి 100% ఉత్తీర్ణత సాధిస్తూ రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో ఉండాలని కోరనైనది. అదే విధంగా సి సి ఈ మార్క్స్ ఎఫ్ ఏ 1,ఎఫ్ ఎ 2,ఎఫ్ ఎ 3 అండ్ ఎస్ ఎ 1 మార్కులను అప్లోడ్ చేయాల్సిందిగా మరియు యుడైజ్ సంబంధించి వాల్యుయేషన్ 100% పూర్తి చేయాల్సిందిగా కోరనైనది. ఈ సమావేశంలో సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్, చేర్యాల ఎంఈఓ నరసింహారెడ్డి, ఎం ఎన్ ఓ లు కిష్టయ్య, మీనాంజనేయులు, తదితర గ్రామాల కాంప్లెక్స్ హెచ్ఎంస్ ఐలయ్య, రాకేష్ రెడ్డి, బల్ల శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్,మరియు ఆయా మండలాల పాఠశాలల హెచ్ఎంలు, సిఆర్పి లు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ఇక స్పెషల్ ఆఫీసర్స్

(మొదటి పేజీ తరువాయి)

జాలుబాయితం డాలకు డీటీ రఘు, రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేటలకు ఎఇఇ నీటిపారుదల విజయలక్ష్మి, కొత్తగూడెం, కిష్టాపురంలకు టీ. వీరారెడ్డి, చింతపల్లి, సీత్యాతండా, టీక్యా తాండలకు ఎఇఇ మధుసుధనరావు, వెంకటాద్రిపాలెం, జంకుతండాలకు మండల పరిషత్ సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, గూడూరు, హట్యాతండా, బొట్యానాయక్ తండాలకు ఎంఎఓ జి.సరిత, జప్తివీరప్పగూడెం, అన్నారం, భల్లునాయక్ తండా, జటావత్ తండాలకు నీటిపారుదల ఎఇఇ ఎం. శ్రీనివాసులు, శ్రీనివాస్ నగర్, దుబ్బతండా, దీరావత్ తండాలకు నీటి పారుదల ఎఇఇ వెంకటరమణ, తుంగపాడు, సామ్యాగానితండ, లావుడితాండలకు రవినాయక్ హార్టికల్చర్ ఆఫీసర్, చిల్లపురం, భాగ్యగోపసముద్రం తండా, కుంటకింది తాండలకు ఎఇఇ జి.శ్రవణ్ రెడ్డి, వాటర్ ట్యాంక్ తండా, కుర్యతండా, గోగువారిగూడెం, ఐలాపురంలకు ఆర్.రామకృష్ణ, తక్కెల్లపాడు, జేత్యాతండా, దొండవారిగూడెంలకు డి. హరిబాబు, యాదగార్పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండాలకు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు స్పెషల్ ఆఫీసర్స్ గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

# సీఐ.ను కలిసిన మహిళ మండల అధ్యక్షురాలు మెగావాత్ శాంతా..




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ తండా టూ మహిళా మండలి అధ్యక్షురాలు మెగావాత్ శాంతా మరియు. ప్రేమ్ సింగ్ నాయక్ శుక్రవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ శంకర య్య నూతన బాధితులు చేపట్టిన సందర్భంలో ఆయనను దుండి గల్ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా. కలిసి పుష్పగుచ్ఛం చేతికి అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు..

# ఉపాధి హామీ పథకం 19వ వార్షికోత్సవం

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

ఉపాధి హామీ పథకం 19వ వార్షికోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి అనంతరం మాడుగులపల్లి మండలం లోని మాడుగులపల్లి గ్రామపంచాయతీ లో కూలీలందరూ ఉపాధి హామీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకొని ఆటల పాటలతో సంతోషభరితంగా పనులలోపాల్గొనడం జరిగింది, ఈకార్యక్రమం శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి కాసిం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి ఉపాధి హామీ కూలీలందరు పాల్గొనడం జరిగింది..



# కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో గల కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాస్పిటల్ లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ మరింతగా వృద్ధిలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, సుశీల్ కుమార్, జనార్దన్, జీవన్ రెడ్డి, పోశెట్టిగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అనే కల్పిత కథలతో కేంద్ర బడ్జెట్

**ఎంసీపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి....**



దేశం అభివృద్ధి చెందుతదన్న పేరుతో నిన్న పార్లమెంట్లో బిజెపి ప్రభుత్వం కల్పిత కథలతో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ ఆరోపించారు. శుక్ర వారం రోజు మియాపూర్ ప్రాంతంలోని స్టాలిన్ నగర్ లో గల ఎంసిపిఐ(యు) కార్యాలయం నుండి ఆయన ప్రెస్ నోట్ రిలీజ్ చేసి మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల ముందు మధ్యంతర బడ్జెట్ గా బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో 47,65,768 కోట్ల రూపాయలతో దేశ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్ లో దేశ అభివృద్ధి కాకుండా వివిధ రంగాల కేటాయించిన నిధులు కల్పిత కథలతో ఉన్నాయని అన్నారు. గతంలో అనేకసార్లు బడ్జెట్ భారీగా బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కూడా సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, 2022 నాటికే గృహ నిర్మాణాలు చేస్తామని,100 స్మార్ట్ సిటీలను దేశంలో నిర్మిస్తామని అనేక ప్రకల్పలు పలికిందని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన గత హామీలను నెరవేర్చకుండా ఈ 2024-25 బడ్జెట్ తో దేశానికి న్యాయం చేశామన్న తరహాలో ప్రవేశపెట్టి దేశ సంపదను గతంలాగానే కార్పొరేట్ శక్తులను పెంచి పోషించే విధంగా ఆయా పెట్టుబడిదారీ రంగాలకు భారీ నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి కన్నా పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులను అభివృద్ధి చేయడమే ప్రధానంగా పనిచేస్తుందని అన్నారు. రేపటి పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి అనే పేరుతో కల్పిత కథలతో కూడిన ఈ బడ్జెట్ ఉందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధిలో సమూలమైన మార్పు కోసం శాస్త్రీయమైన దృష్టితో ఉచిత విద్య,వైద్య రంగాల అభివృద్ధికి, సామాజిక అవసరాలకు, శ్రామిక వర్గ, పేదల అభివృద్ధికి ఈ బడ్జెట్ ను సరిచేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచులకు, ఉప సర్పంచులకు, శాలువాతో సన్మానం చేసి వీడ్కోలు శుభాకాంక్షలు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండలంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సర్పంచులకు మండల నాయకులు సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు, వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు,లిసిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాస్ రెడ్డి, లిపెద్దపహాడ్ సర్పంచ్ గుండా లిశ్రీలత శ్రీధర్ రెడ్డి, వడ్ల కొండ ఉపసర్పంచ్లిగాజే అనిల్,గనుపహాడ్ ఉపసర్పంచ్ రెడ్డబోయిన రవీందర్, సిద్దెంకి ఉపసర్పంచ్ సుంకరి ఉపేందర్ రెడ్డి, పెద్దపహాడ్ ఉపసర్పంచ్ ఇదులకంటి విజయ శంకర్,చౌడారం ఉపసర్పంచ్ కాసార్ల నాగయ్య, అనంతరం శాలువాతో సన్మానం చేసారు,ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి, లింగాల నర్సిరెడ్డి , సర్వల నర్సింగరావు మాట్లాడుతూ కష్టకాలం లో పార్టీ కి వెన్నంటే ఉంటూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, గ్రామం లో పార్టీకార్యక్రమలను విజయవంతం చేసారు, అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురించేసిన పార్టీని విడాకుంట పార్టీ కోసం పనిచేసిన వారి అందరికి ధన్యవాదములు తెలియచేసారు,ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మున్సిపల్ కౌన్సిలర్ వంగల కళ్యాణి మల్లారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానుక శివరాజ్,బడికే కిష్టయ్య, ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, దూడల సిద్దయ్య గౌడ్, కట్ట కృష్ణ, గణిపాక మహేందర్, సుధాగాని కృష్ణ, తుపాకుల రాములు, పిన్నింటి నారాయణ, సిరిసనగాండ్ల మురళి, లింగాల వెంకట్ రాం రెడ్డి, మారబోయిన ప్రకాష్, బక్క ప్రవర్ధన్, గాజుల రాజు,శివరాత్రి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాలలో ఘనంగా గుత్తా పుట్టినరోజు వేడుకలు:



**అక్షిత, చిట్యాల:**

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో శుక్రవారం గుత్తా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నకిరేకల్ మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య, గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి హాజరై కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, పల్లపు బుద్ధుడు, కనకదుర్గ ఆలయ చైర్మన్ షీలా సత్యనారాయణ, తెరటుపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు..

# భువనగిరి కాంగ్రెస్ ఎంపీ సీటుకు చెవిటి వెంకన్న యాదవ్ దరఖాస్తు

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి....**

భువనగిరి ఎంపీ టికెట్ కోసం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం గాంధీ భవన్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్కుమార్గౌడ్కు దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు ఎంపీ టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండుసార్లు ఉండడమే కాకుండా పార్టీలో వివిధ పదవుల్లో ఉంటూ సేవలందించానన్నారు. అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్న నాకు టికెట్ ఇస్తే గెలుపు సునాయాసం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పదిహేను సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకున్నా దామోదర్ రెడ్డి గారి అండదండలతో పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నా అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, తోట సంతోష్ రేగటి రవి, రేగటి వెంకటేష్, ఆకారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగ మహిళలకు రక్షణగా ప్రత్యేక చట్టం తేవాలి

## కోదాడ మిర్యాలగూడ రోడ్డుపై క్యాండిల్స్ వెలిగించి నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



వికలాంగుల మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం తెచ్చేలా దేశ ప్రధానమంత్రి మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్లు కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో ఓ పోలీస్ కానిస్టేబుల్ వికలాంగురాలు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ ఈ రోజు గరిడేపల్లి లో ఉన్న కోదాడ మిర్యాలగూడ వెళ్లే రోడ్డుపై సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో వికలాంగుల మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు అఘాయిత్యాలు దాడులు పెరిగిపోతున్నాయని అభం శుభం తెలియని మాటలు రాని మానసిక వికలాంగురాళ్లపై జరుగుతున్న అత్యాచారాలను దాడులను అరికట్టేందుకు వికలాంగుల మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వారిని ఎన్కౌంటర్ చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాం తేవాలని వికలాంగుల రక్షణ కోసం కేంద్రంలో మోడీ సర్కార్ 2016 లో తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం దేశంలో ఉన్న రాష్ట్రాలో ఏ మేరకు అమలు జరుగుతుందో సమీక్ష జరపాలని మోడీ సర్కార్ వికలాంగుల రక్షణ కోసం 2016లో తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు సక్రమంగా అమలు జరగడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు సమీక్ష నిర్వహించి వికలాంగుల రక్షణ కోసం ఉన్న 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని దేశంలో రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు వెంటనే కృషి చేయాలని సకలాంగుల మహిళలపై అత్యాచారాలు జరిగితే ఎన్కౌంటర్లు చేసేందుకు వెనకాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల మహిళలపై అత్యాచారాలు దాడులు అఘాయిత్యాలు పెరిగిపోతున్న అంటి ముట్టినట్లు వ్యవహరించటం దురదృష్టకరమన్నారు 2016 నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను వైకల్యం పేరుతో కుంటి గుడ్డి అనడంతోపాటు వారిపై అఘాయిత్యాలు దాడులకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో వైఫల్యం చెందినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు క్షమాపణ చెప్పాలని ఇకనైనా చట్టం అమలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు గుర్రం నరేష్ రెడ్డి సంఘం నల్గొండ జిల్లా కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘం గరిడేపల్లి మండల మహిళ అధ్యక్షురాలు నాగమణి సంఘం యువజన విభాగం జిల్లా నాయకులు గుంటి శివకుమార్ గంగయ్య సంఘం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కల్మలచెరువు పేద కుటుంబంలో మెరిసిన అని ముత్యం మామిడి రజిత.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మామిడి రత్నం ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు కూతుళు సంతానం కలదు వీరిలో రెండో కూతురు అయినటువంటి రజిత తన తండ్రి లేకపోయినా తన తల్లి కాయ కష్టం చేస్తూ ముగ్గురు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించింది. రెండవ కూతురు రజిత ని బిఎస్సి నర్సింగ్ చదివించగా పట్టు విడవని విక్రమార్కుడిలా ప్రతిభను చూపించి ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించింది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలలో రజిత విజయం సాధించడం రజిత విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు ప్రముఖులు తోటి విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎనలేని సేవలు అందించిన ప్రధమ గ్రామ సర్పంచ్ ఎస్.కె షమీర్

**చేర్యాల,ఫిబ్రవరి 02 అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలోని గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన సందర్భంగా, శుక్రవారం చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మన గ్రామం నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు అయిందని, ప్రభుత్వం గ్రామ సర్పంచి ఎన్నికలు జరుపగా, ఎన్నికల్లో మన గ్రామానికి చెందిన ఎస్.కె సమీర్ ప్రధమ సర్పంచిగా ఎన్నికై, కార్యదర్శిగా ఉన్న నాతోపాటు, గ్రామస్తులతో సన్నితంగా ఉంటూ, పల్లె ప్రగతి, పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా హరితహారం,రోడ్లు, నీటి వసతి, విద్యుత్ తదితర కార్యక్రమాల్లో గ్రామ అభివృద్ధి చేయడంలో గ్రామ సర్పంచ్ ఎనలేని సేవలు అందించారని కార్యదర్శి అన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి, గ్రామ నాయకులతో కలిసి గ్రామ సర్పంచి మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మండలంలో సర్పంచ్ లకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లను శుక్రవారం మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఎంపిడివో కార్యలయంలో ఆత్మీయ విడ్కోల్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లు గ్రామాభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సంధర్భంగా కొత్త కొత్తూరు సర్పంచ్ వల్లాల రాధకృష్ణ పైనపల్లి సర్పంచ్ కొండ్రు విజయలక్ష్మి చెన్నారం సర్పంచ్ షేక్ మస్తాన్ చెరువుమధారం సర్పంచ్ ఈవూరి సుజాత రెడ్డి నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ రాయపూడి నవీన్ లతో పాటు పలువురు సర్పంచ్ లను ఎంపిడివో జమాల్ రెడ్డి ఎంపివో శివ ఎస్సై బొల్లగాని సతీష్ ఎంపిపి రమ్య జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల




వ్యవసాయాధికారిణీ దేశబోయిన అరుణ కుమారి మండల పశు వైద్యాదికారి సంజయ్ రెడ్డి మండల పరిషత్తు సూపరిండెంట్ బండి భాస్కర్ ఎపివో రావెళ్ళ సునీత ఎపిఎం అశోకరాణి పంచాయితీ కార్యధర్శులు దేవెందర్ కట్టెకోల రామరావు ప్రసాద్ సుంకర నరేష్ నాగమణీ రజీత టైపిస్ట్ హుస్సేన్ పలువురు సర్పంచ్ లు ఎంపిటీసీలు సిబ్బంది తదితురులు పాల్గోన్నారు.

## మియాపూర్ సర్వే నంబర్ 100, 101లో భారీగాఆక్రమణకి గురైన నిర్మాణాల కూల్చివేత..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ 100, 101సర్వేనంబర్ ఎం.ఏ.నగర్ భూములలో భారీగా వెలసిన ఆక్రమణ కీ గురైనా ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య కోర్టులో స్టేటస్ కో ఉన్న భూములలో ఉన్నా అక్రమ నిర్మాణాలను ఎచ్.ఎం.డి.ఏ అసిస్టెంట్ ఎస్టేట్ అఫిసర్ గౌతమ్ అధ్వర్యంలో 50మంది బలగాలతో , మహిళా విభాగం ను వెంటపెట్టుకుని భారీ బందోబస్తు మధ్య కూల్చి వేశారు .అడ్డు వచ్చిన స్థానికులను అదుపులోకి తీసుకుని పకడ్బందీగా జే.సి.బి.తో కూల్చివేతలు కొనసాగించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వివాదాస్పద భూములలో నిర్మాణం చేయడం వలన భవిష్యత్ లో మీకు ఇబ్బందులూ ఉంటాయని కావున ఎంతటి వారైనా భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పేదల నుండి



లక్షలాదిగా రూపాయలు వసూలు చేసి ఇంటి జాగా ఇస్తామని చెప్పే మాటలు నమ్మి తరువాత మోసపోవద్దు అని అప్రమత్తంగా ఉండాలని అయన ప్రజలకి తెలిపారు.

# ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణాకు తీవ్ర నష్టం

**-తెలంగాణా హక్కులకు విఘాతం కలిగితే సహించేది లేదు**

**-ప్రాజెక్టుల అప్పగింతను అడ్డుకుంటాం**

**-బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో కలిసి లేఖ అందజేసిన బీఆర్ ఎస్ పార్టీ ఎంపీల బృందం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కృష్ణా నదిపై ఉన్న రెండు కీలక ప్రాజెక్టులు శ్రీశైలం నాగార్జునసాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ఈ సందర్భంగా తమకున్న అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్ర మంత్రి కి లేఖను అందజేశారు. తెలంగాణా లోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ ప్రజల హక్కులకు తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని రాష్ట్ర రైతాంగానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై పార్లమెంట్ లో చర్చకు లెవనెత్తుతామని చెప్పారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి ని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాడుతామని చెప్పారు. జనవరి 27న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణా ప్రాజక్టులను కృష్ణా వాటర్ మేనేజ్మెంట్ బోర్డు కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమోదయోగ్యం కాదని నామ పేర్కొన్నారు. కొన్ని న్యాయబద్ధ హక్కులు కోసం పట్టుబడుతున్న తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం తెలంగాణా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రోటోకాల్ ఖరారు చేయాలని నీటి వాటాలు తేల్చాలని ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. విద్యుత్ ప్రాజక్టులను భౌగోళిక పద్ధతులు ద్వారా నియంత్రించాలని తెలంగాణా పట్టుబట్టిందని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీలు నీటిని సరఫరా చేసేందుకు శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేయడం జరిగిందని ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగులని పేర్కొన్నారు. దీని నుంచి సీడబ్యుసీ ఆమోదించిన 34 టీఎంసీ మాత్రమే బయటి బేసిన్ కు మళ్లింపులకు పరిమితమై ఉండేలా కట్టడి చేయాలని కేంద్ర మంత్రి కి ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు నామ చెప్పారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. క్యారీ ఓవర్ స్టొరేజీ కి అవకాశం ఇవ్వాలని తెలంగాణా కు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా తదుపరి సంవత్సరం లో వాడుకునే అవకాశం ఉండాలని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. సీడబ్యుసీ అనుమతి లేని పక్షంలో బయటి బేసిన్ కు జలాలు తరలించే ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వకూడదని కేంద్ర మంత్రి ని కోరినట్లు చెప్పారు. తెలంగాణ షరతులన్నింటికి ఒప్పుకుంటేనే ఆపరేషన్ ప్రోటోకాల్ పూర్తి అయితేనే ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని బోర్డు సమావేశంలో స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ఎస్పీ డ్యామ్ పై సీఆర్పీఎఫ్ బలగాలు అవసరం లేదని కేంద్ర మంత్రి కి అందజేసిన లేఖలో పేర్కొన్నట్లు నామ వివరించారు. ఏపీఆర్ ఏ సెక్షన్ 87 ప్రకారం జల వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులకు సంబంధించి భారత ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టులపై కే ఆర్ ఎంబీ అధికార పరిధిని కలిగి ఉంటుందని ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల విభజన జరగలేదని షరతులకు లోబడి ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని అన్నారు. తాము లేవనెత్తిన అంశాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకుని ఆలోచించాలని కేంద్ర మంత్రి కి స్పష్టం చేశామని కేశవరావు నామ నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ ఎస్ పార్టీ బృందంలో పార్టీ ఎంపీ లు జి రంజిత్ రెడ్డి బి. వెంకటేష్ నేత బీ. లింగయ్య యాదవ్ ఆర్ సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రారంభోత్సవానికి నోచుకోని గరిడేపల్లి స్త్రీ శక్తి భవనం.

**లక్షలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం పాలు.**

**ప్రారంభం కాకముందే బీటలు వారిన ప్రభుత్వ కార్యాలయం.**

**భవనాన్ని మరచిపోయి భవణం పై చొరవ చూపని స్థానిక ప్రభుత్వ అధికారులు.**



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి హెడ్ క్వార్టర్స్ లో 2019 లో నిర్మాణం అయి 2024 నేటి వరకు ప్రారంభోత్సవానికి నోచుకో నటువంటి ప్రభుత్వ కార్యాలయం వివరాల్లోకి వెళ్ళితే..., గరిడేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో కొన్ని లక్షల రూపాయల ప్రజా ధనంతో ప్రజా సౌకర్యార్థం 2019 వ సంవత్సరంలో స్త్రీ శక్తి భావాన్ని నిర్మించారు. అట్టి స్త్రీ శక్తి భవన%శీ% నేటి వరకు కూడా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ప్రజా ప్రతినిధులు ఎందరో మారిన, ప్రభుత్వాలు ఎన్ని మారినా, ఇట్టి గరిడేపల్లి మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల ప్రక్కనే ఉన్న స్త్రీ శక్తి భవనం మాత్రం ప్రారంభోత్సవానికి నోచుకోకుండా ఇట్టి స్త్రీ శక్తి భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇట్టి స్త్రీ శక్తి భవనం నిర్మాణ కాంట్రాక్టులు కేవలం తూతూ మంత్రంగా నాణ్యత లేని నాసిరకంగా భవణ నిర్మాణం పూర్తి చేసి ఇట్టి భవనం నిర్మాణ కాంట్రాక్టులు కనీసం ఇట్టి స్త్రీ శక్తి భవనానికి కనీసం రంగులు కూడా వేయకుండా పాడుబడ్డ బూతు బంగళా మాదిరిగా వదిలివేశారు. ప్రజా సౌకర్యార్థం ప్రజల కోసం కొన్ని లక్షలాది ప్రజా ధనంతో నిర్మించిన ఇట్టి గరిడేపల్లి స్థానిక స్త్రీ శక్తి భవనం నేడు జూధరులకు, వ్యభిచారం, త్రాగుబోతులకు మొదలైన వివిధ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా మండలం స్థానిక ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఇట్టి స్త్రీ శక్తి భవనం పై దృష్టి సారించడం లేదు. అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఇట్టి స్త్రీ శక్తి భవనం పై దృష్టి సారించి ఇట్టి నిరుపయోగంగా ఉన్న స్త్రీ శక్తి భవణాన్ని శుభ్రపరిచి ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయానికి ఏదో ఒక విభాగానికి ఉపయోగించే విధంగా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం పై సమీక్ష సమావేశం

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**భద్రాద్రి/అక్షిత బ్యూరో :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని లక్ష్మీదేవి పల్లి లో గల పులిపాటి ప్రసాద్ పారామెడికల్ కాలేజీలో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమీక్షా సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని మన రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని విధంగా కన్నుల పండుగగా మహిళలకు జాతీయ అంతర్జాతీయ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లను ముఖ్య అతిథులుగా పిలుద్దామని తెలియజేశారు. సమాజంలో వివిధ రంగాలలో పనిచేసిన మహిళా సోదరీమణులను ఘనంగా సత్కరించాలని నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు ఉన్నదని, మహిళలను గౌరవించే విధంగా మహిళా సమస్యలను పరిష్కరించే విధంగా సఖీ జాతీయ మహిళా మండలి కృషి చేస్తుందని తెలియజేశారు. అందులో భాగంగానే స్టేజి డెకరేషన్ కమిటీ ఆహ్వాన కమిటీ ఫుడ్ కమిటీ కల్చరల్ కమిటీ మెమెంటో స్ కమిటీ సర్టిఫికెట్స్ కమిటీ యాంకరింగ్ కమిటీలను ఏర్పాటు చేశామని నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కమిటీ నుండి ఇటికాల మాధవి రాగం కుసుమ భూక్యా పద్మ కొలిపాక నాగమణి కూటాల దుర్గ ఎండి షమీం మాలోతు సువర్ణ రాష్ట్ర కమిటీ నుండి రత్నమాల అన గంటి లక్ష్మి మంగాదేవి పూజారి జ్యోతి ఎండి షబానా పంతంగి విజయలక్ష్మి జిల్లా కమిటీ నుండి రజిత సంధ్య ప్రసన్న పి జ్యోతి సాహిన ప్రియాంక జెస్సి ఈశ్వరి రత్తమ్మ రమాదేవి ఉమా సత్యవతి జయ నిర్మల హేమలత శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.



# బాలల భవిష్యత్తు కోసం అపరేషన్ స్మైల్

**-భాగస్వాములవుతున్న పోలీస్ శిశు విద్య బాల సంరక్షణ శాఖలు.స్వచ్ఛంద సంస్థలు**

**అందుబాటులో డయల్ 100, 1098 టోల్ ఫ్రీ నంబర్లు**

**-అపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో 70 మంది బాలకార్మికులకు విముకి**

**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బాలలకు బంగారు భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో బాలకార్మికులకు విముక్తి కల్పించి తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగోనేందుకు అధికారులు ఏటా ఆపరేషన్ స్మైల్ అపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వీధి బాలలు కుండా చేయడం భిక్షాటన చేసే బాలలు లేకుండా చూడడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం కార్యాచరణను రూపొందించిన కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ పోలీసులు కార్మిక శిశు సంరక్షణ శాఖ విభాగాలకు చెందిన అధికారులతో కూడిన కమిటీల ఆధ్వర్యంలో జనవరిలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారని అన్నారు. ఈ తనిఖీల్లో 70 మంది బాలబాలికలకు విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటుఇతర రాష్ట్రాల బాలలను వారి ప్రాంతాలకు పంపించామని పెర్కొన్నారు. బడికి దూరమైన పిల్లలు అనాథ పిల్లలు బాలకార్మికులను గుర్తించి వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిచడంతోపాటు వారికిఅక్షరజ్ఞానం కల్పించేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా అయా శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.


# మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం మహాసభను విజయవంతం చేయాలి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 10వ మహాసభ ను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ పాషా జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ ఆశ కోరారు. నిన్న మీడీయాతో మాట్లాడుతూ ఈనెల 5 న సోమవారం మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం పదో మహాసభ ఖమ్మం లోని వైరా రోడ్ నందు గల ఎస్సార్ కన్వెన్షన్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ పాషా జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆశ తెలిపారు. శుక్రవారం వైరా డివిజన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మంలో 10వ మహాసభ జరగనుందని జిల్లాలోని మైనార్టీ గ్రామీణ వైద్యులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. వైరా డివిజన్ నందు గల మైనార్టీ గ్రామీణ వైద్యులందరూ ఈ మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు నజీరుద్దీన్ జానీమియా తదితురులు పాల్గోన్నారు.

# సెక్రటేరియట్లో లంక బిందెలు ఉండవు కంప్యూటర్లు ఉంటాయి... మాజీ మంత్రి కెటీఆర్



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 2**

కెసిఆర్ మీద అబద్ధాలు చెప్పి, ప్రజలను బురిడీ కొట్టించి రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ గ్రామంలోని చెరుకు బాలయ్య గార్డెన్ కన్వెన్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ విజయోత్స సభలో శుక్రవారం మేడ్చల్ ఎమ్ ఏల్ ఏ మల్లా రెడ్డి తో కలసి పాల్గొన్నారు కేటీఆర్ మాట్లాడుతూ లంకె బిందెలున్నాయని వచ్చాం ఇక్కడ ఖాళీ కుండలున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు దురదృష్టవశాత్తు దొంగలు అధికారంలోకి వచ్చారు రేవంత్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చకుంటే ప్రజల తరఫున నిలబడతాం ఇచ్చే వరకు వెంటపడతాం' అంటూ హెచ్చరించారు తదం తరం మాజీ మంత్రి కేటీఆర్ పెద్ద మనసు చాటుకున్నారు ఘట్కేసర్ మున్సిపాలిటీ మైసమ్మగుట్టకు చెందిన బాలుడు ప్రదీప్ పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యతో బాధపడుతున్నారు. నయం కావడానికి ఆపరేషన్ కోసం రూ. 7లక్షలు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో గతంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ. 6లక్షలు సమకూర్చారు. తాజాగా బాలుడి సమస్య తెలుసుకున్న కేటీఆర్ ఇవాళ స్వయంగా శుక్రవారం అతడి ఇంటికి వెళ్లారు. రూ. లక్ష చెక్కును అందించి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



బడ్జెట్ ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించిందని వోట్ ఆన్ బడ్జెట్ కాదు ఓట్ల బడ్జెట్ నీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణలోని పెండింగ్ అంశాల గురించి, పారిశ్రామిక పార్కుల కేటాయింపు, సింగరేణి ఐఐటీ హైదరాబాద్, మణుగూరు ప్లాంట్లకు నిధుల కేటాయింపు గురించి ఏ మాత్రం ప్రస్తావన లేనేలేదని అసలు తెలంగాణ ఊసే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై మరోసారి వివక్షతను చాటుకుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు ఎప్పటిలాగే మొండి చేయి చూపించిందని కేవలం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం మాత్రమే బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ నిరాశ, నిస్పృహలతో కూడుకున్నదని, బడ్జెట్ లో సామాన్యుడికి మొండి చెయ్యి చూపారన్నారు. బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బలా ఉందని, పదేళ్లలో అది చేసాం ఇది చేసాం అని లేనిపోని గొప్పలు చెప్పుకునే ప్రయత్నం తప్ప ఏమి లేదన్నారు. ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించిందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని, నియంత్రణ చేసే దిశగా బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడే విషయాలు లేవన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల నెరవేరలేదని దేశంలోని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని బీజేపీ 2014 ,2019 ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిందని,పదేళ్లు గడిచిన పూర్తి చేయలేదని ఇప్పుడు ఎన్నికల లబ్ది కోసమే వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో సొంతింటి కళను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందని సత్యం శ్రీరంగం విమర్శించారు.

## మూసాపేట లో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై జోనల్ కమిషనర్, డిప్యూటీ కమీషనర్ లకు పిర్యాదు..

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ మూసాపేట లో గల ఇంటి నెం.12-4-73లో జి.హెచ్.ఎం.సి మంజూరు చేసిన అనుమతులకు విరుధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ పేరిట ఉప్పు రామ కృష్ణ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కి, డిప్యూటీ కమీషనర్ కు పిర్యాదు చేశారు. ఇంటి నెం.12-4-73 లో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమంగా మూడో అంతస్తును నిర్మిస్తున్నారని, రోడ్డును ఆక్రమించి అధిక వైశాల్యంలో భవనాన్ని నిర్మిస్తున్నారని



ఆరోపించారు. స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణం కారణంగా పెద్ద వాహనాల రాకపోకలకు ఈ నిర్మాణం అడ్డుగా ఉందని అన్నారు. కె.పి.ఎం గ్రౌండ్ లో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే వినాయక, దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలకు ఈ అక్రమ నిర్మాణం వలన అంతరాయం కలిగే అవకాశం ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కి పూర్తి ఆధారాలతో పిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే ఈ విషయమై సానుకూలంగా స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఉప్పు రామకృష్ణ తెలియజేశారు.

# నియోజకవర్గంలో ట్రస్టు సేవలు ముమ్మరంగా కొనసాగిస్తాం... అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

గురువారం స్థానిక కోదాడ అమృత హాస్పిటల్ డాక్టర్ నాగుబండి నంద గోపాల్ ఆస్పటల్ లోని పేషంట్ సత్యనారాయణ గ్రామం వాయిల సింగారం కి రక్తం తక్కువగా ఉన్న కారణంగా 0o పాజిటివ్ బ్లడ్ స్వర్ణ భారతి బ్లడ్ డోనర్ సభ్యుడు చారుగుండ్ల రాజశేఖర్ గ్రామం కోదాడ ఆధరైజ్డ్ బ్లడ్ బ్యాంక్ లో 0o పాజిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు, విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొన్ని వందల స్కూళ్ళలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ద్వారా దిశా నిర్దేశం చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే మానసిక వికాస నిపుణులు , సమాజ సేవలో ముందు ఉండే మన చారుగుండ్ల రాజశేఖర్ ఇప్పటి వరకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న 27 మంది పేషెంట్లకు రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు, రాజశేఖర్ కి పేషంట్ల తరుపున ట్రస్ట్ సభ్యులందరి తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

# శభాష్ గూడెంలో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



**చేర్యాల,ఫిబ్రవరి 02 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం చేర్యాల మండలంలోని శభాష్ గూడెం గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో గ్రామ శాఖ కమిటీలో గౌరవ అధ్యక్షుడు శ్రీరాముల ఉప్పలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజుపేట జాను, ఉపాధ్యక్షుడు యామ సిద్ధులు, ప్రధాన కార్యదర్శి చీకోటి నర్సింలు, కోశాధికారి గాడి పెల్లి నరసింహులు కాగా, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీశైలం, కమిటీ సభ్యులుగా ఆకుల ఎల్లం, మరి పడగ తిరుపతి, గంగి బాబు,గజ్జి కనకయ్య. గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ లో యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ ఎల్లేష్, ఉపాధ్యక్షులు మడిపడి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఉంల్లంపల్లి నవీన్, కార్యదర్శి గంగి నాగరాజు, కోశాధికారి గుద్దేటి రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు యామ సిద్దులు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పి ఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, మండల నాయకులు మంజ మల్లేశం, రంగు శంకర్ గౌడ్, భూమిని బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపిన. జీడిమడ్ల హరిప్రసాద్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మేడ్చల్ జిల్లా నెహ్రూ యువకేంద్ర సంఘటన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా తనను నామినేట్ చేసిన బిజెపి పెద్దలకు బిజెవైఎం మేడ్చల్ అర్బన్ జిల్లా అధికారి ప్రతినిధి జీడిమడ్ల హరిప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ



నియామక పత్రాన్ని మేడ్చల్ జిల్లా యువజన అధికారి ఇసయ్య చేతుల మీదుగా అందుకున్నామన్నారు.ఎమినెంట్ పర్సనాలిటీ విభాగం కింద తన పేరును నామినేట్ చేసిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్ రెడ్డికి, కేంద్ర యువ మరియు క్రీడా మంత్రిత్వ శాఖల మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని జిడిమడ్ల హరిప్రసాద్ తెలియజేశారు.

# సర్పంచ్‌లకు ఘన సన్మానం

**అక్షిత న్యూస్ నెక్కొండ :**

నెక్కొండ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ సర్పంచ్ లకు నిన్నటితో పదవి కాలం ముగిసిన సందర్భంగా,సర్పంచ్ లందరికీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మీ ఊరు ఉన్నన్ని రోజులు మీ సేవ గుర్తుంచుకుంటారు మీ పదవి కాలం ముగిసిన మళ్లీ మీరందరూ ఉన్నత పదవులు చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని, వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజి రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ సంపత్,సొసైటీ డైరెక్టర్ సూరిపల్లి చార్ల మోహన్ రెడ్డి,మండల నాయకులు బక్కి కుమారస్వామి, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు,చంద్రుగొండ ఉప సర్పంచ్ ఎర్ర సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిపోతుల సురేష్,వార్డు సభ్యులు ఎగ్గడి రజిత రమేష్,సిలువరు లక్ష్మి అశోక్, బక్కి స్వామి,కందిమల్ల కర్ణాకర్, పండు,తదితరులు పాల్గొన్నారు.



# చిత్తడి నేలలు మానవాళి పురో అబివృద్ధికి జీవ వైవిధ్యానికి ఎంతో అవసరం ...మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు సహకారంతో పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధన సంస్థ సమాజాలను చైతన్యం చేయడానికి చిత్తడి నేలలు మానవ సంక్షేమం అనే ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నెక్నాంపూర్ సరస్సు వద్ద మ్యాన్ మేడ్ బిగ్గెస్ట్ ఫ్లోటింగ్ బర్డ్ ఐలాండ్ ఆఫ్ ఇండియాను ప్రారంభించారు ప్లాంటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథి శ్రీమతి. ఎ. వాణీ ప్రసాద్, ఐ ఏ ఎస్ పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎప్టీ డైరెక్టర్ జనరల్, ఇతర ప్రముఖులు, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు కార్యదర్శి కాళీచరణ్ ఎస్ ఖర్తాడే, ఐ ఏ ఎస్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బచ్చన్నపేట పెద్దనాచర్లలో ఉపాధి హామీ, నర్సరీ పనుల పరిశీలన...

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్.....**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం, జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామం, జనగామ మండలం పెద్దరాంచర్ల గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఈజీఎస్ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీలను సత్కరించారు. అలాగే కేక్ కట్ చేశారు. అనంతరం బచ్చన్నపేట మండలంలోని అలింపుర్ గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించి గ్రామ కార్యదర్శి ప్రత్యేక అధికారిని ఇంటి పన్నులను నల్ల పన్నులను వసూలు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేసే విధంగా డబ్బులను ఎస్టీఓలో జమ చేయాలన్నారు. హరితహారం నర్సరీనిసందర్శించి పనులను పర్యవేక్షించారు. అంతకుముందు కార్యాలయంలోని దస్త్రాలను తనిఖీ చేశారు... మాజీ సర్పంచ్ నరేడ్ల బాల్రెడ్డి, ప్రత్యేక అధికారి విద్యాకర్, గ్రామ కార్యదర్శి, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు కాలనీలో పర్యటిస్తూ కాలనీ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల సంజీవరెడ్డి, వి వీరేందర్ గౌడ్, కూనా సత్యం గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,దినేష్, ముద్దంగుల తిరుపతి, బాష్పాక యాదగిరి, ఏకాంత గౌడ్, ముకాయ, దుర్గారావు మరియు ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 17 వార్డు లో గత ఎంపీ నిధులతో శాంక్షన్ అయిన సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను వార్డు అధ్యక్షులు షేక్ దాదావలి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వార్డులు గ్రామాల అభివృద్ధి చెందుతాయని వారన్నారు గత ఎంపీ నిధులతో రోడ్డు రోడ్డు పనులు చేపడుతున్నందుకు వార్డు ప్రజలు కార్యకర్తలు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అక్షిత క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక ప్రచురించిన 2024 క్యాలెండర్లను మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. క్యాలెండరు పరిశీలించి బాగా కష్ట పడి, రంగు రంగుల్లో ప్రచురించినందుకు అభినందించించారు. కార్యక్రమంలో ఎంపీఓ టీ. వీరారెడ్డి, కార్యాలయం సూపరింటెండెంట్ పి. కరుణాకర్రావు, ఎస్ఎ సిహెచ్. భరద్వాజ్, జెఎ పోషయ్య, పృథ్వీ, క్రాంతి, జర్నలిస్టులు కె. హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్యలున్నారు.

# ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేద్దాం..

**-బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పిలుపు...**

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**



గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్.ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా. చేపట్టవలసిన కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై ఈనెల 3వ తేదీన బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా. హాజరవ్వనున్నారని కావున నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జంట సర్కిళ్ల డివిజన్లలో కార్పొరేటర్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నందు మేయర్, కొంపల్లి దుండిగల్ మున్సిపాలిటీలు చైర్మన్ల ఆధ్వర్యంలో ఈనెల 3న మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే కార్యక్రమాన్ని విజయంతో చేయాలని కోరుతూ స్థానిక అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు...

# పాపిరెడ్డి నగర్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ ఏఈకి వినతి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆల్విన్ కాలనీ సబ్ స్టేషన్ ఏ.ఈ శరత్ బాబును శుక్రవారం బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ సమస్యలను వివరించారు. అందులో ప్రధానంగా రోడ్ నెంబర్ 14 సి పార్క్ సమీపంలోని గ్రీన్ బెల్ట్ ట్రాన్స్ఫార్మర్ నుంచి సరఫరా లో ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయంతో స్థానికులు ఉదయం, సాయంత్రం ఎదురుకుంటున్న సమస్యను , అదే విధంగా బస్తీ లోని రోడ్డు నెం.14, 17,19 తదితర గల్లీ లోని విద్యుత్ స్తంభాలు ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని చంద్ర రెడ్డి ఏ.ఈ కి వివరించారు. వెంటనే స్పందించిన ఏ.ఈ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

